


## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

11లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 31, అక్టోబర్ 2024 | 16 పేజీలు


# అబ్కారీ శాఖ అక్రమ వసూళ్లు



2లో..

## ప్రతి నెల వైన్స్‌ల నుండి రూ. 1 కోటికి పైనే...?

ప్రభాతవార్త, నల్లగొండ : మద్యం వ్యాపారులను అబ్కారీ శాఖ పీల్చిపిప్పి చేస్తూ అధికారులు తమ జేబులు నింపుకుంటున్నారని విమర్శలు జోరుగా ఉన్నాయి. ఏ వ్యాపారిని అడిగిన అధికారుల నుంచి ఎదురయ్యే ఇబ్బందులు చెప్తుంటారు. వాళ్ల ఇబ్బందులు కష్టాలు అధికారులకు అవసరం లేదు. వైన్స్ యజమానుల నుండి బలవంతంగా వసూలు చేసుకోవడం మాత్రం తెలిసిందే.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికారులు అడిగింది.



# కార్డులు ఎప్పుడిస్తారో ..?



### ఆశావాహులకు తప్పని ఎదురుచూపులు

### సంక్షేమ పథకాలన్నింటికి కీలకమైన రేషన్‌కార్డులు



2లో..

భువనగిరి, ప్రభాతవార్త : దశాబ్దాల కాలం నుంచి దరఖాస్తులు చేసుకుంటున్నారే తప్ప లబ్దిదారులదరికి మాత్రం రేషన్‌కార్డులు చేరడం లేదు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్‌కార్డులే ప్రమాణీకంగా తీసుకుంటుండడంతో నిలువ నీడ లేని నిరుపేద లబ్దిదారులు సంక్షేమ ఫలాలకు దూరం అవుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే ఆరు గ్యారెంటీల స్కీంల అమలులో రేషన్‌కార్డునే కీలకంగా మారింది. ఇదిలా ఉండగా దశాబ్దకాలంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి ప్రభుత్వ అధికారిక లోగోతో కుటుంబసభ్యుల ఫోటోలు కలిగిన రేషన్‌కార్డులను జారీ చేసిన దాఖలాలు లేవు.

## రాజాపేట ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ కాకున్నా అయినట్లు నమోదు

- బాబు పుడితే పాపగా ఇష్టమొచ్చినట్లు కంప్యూటరీకరణ
- అదేమిటని అడిగితే నిర్లక్ష్య సమాధానం
- రాజాపేట ఆసుపత్రి పనితీరుపై విచారణ జరిపి చర్యలకు డిమాండ్

రాజాపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త : రాజాపేట మండల కేంద్రంలోని 24 గంటల మహిళా ఆరోగ్య కేంద్రం పనితీరుపై, సేవల పట్ల ప్రజలు అనుమానపడి అందోళన చెందే విధంగా ఈ సంఘటన భయాందోళనకు, ఆవేశానికి, ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి సాక్షమిస్తున్నాయి.






2లో..

# ఓటర్ ముసాయిదా జాబితా విడుదల



### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 29,64,913 మంది ఓటర్లు మహిళా ఓటర్లు అధికం

### అభ్యంతరాల స్వీకరణ కొత్త ఓటర్ల నమోదుకు తుది గడువు నవంబర్ 28

### జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రకటన

2లో...


ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రతి సంవత్సరం ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తుంది.


# ఓటర్ ముసాయిదా జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి...

ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల సంఘము, అధికారులు ఎప్పటికప్పుడు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా గ్రామాల్లో బిఎల్ఓలు, మండల స్థాయి అధికారులు ఓటర్ల నమోదు డ్రైవ్ కార్యక్రమం విజయవంతం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అర్హులైన వారిని గుర్తించి మరింత సమాచారం అందజేసి ఓటర్లుగా నమోదు కావాలని గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓటర్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తుంది. పోలింగ్ కేంద్రాలోల్ల ఓటర్ల ముసాయిదా జాబితాను అధికారులు ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఓటర్ల సంఖ్య 29,64,913 మంది నమోదు అయ్యారు. జాబితాను ప్రకటించడంతో ఓటర్లంతా తమ పేర్లు జాబితాలో ఉన్నాయా అనే విషయమై పరిశీలిస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారము పోలింగ్‌కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ జాబితాను ప్రకటించారు. ఈ సంవత్సరము జిల్లాలో ఆగస్టు 20 నుండి ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇంటింటి సర్వేకూడా నిర్వహించారు. తర్వాత ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేశారు. సూర్యాపేట జిల్లాలో పురుష ఓటర్లు 4,90,826 మంది, మహిళా ఓటర్లు 5,13,402 మంది ట్రాన్స్ జెండర్లు 56 మంది నమోదు అయ్యారు. నల్లగొండ జిల్లాలో 7,40,971 మంది పురుష ఓటర్లు, 7,61,105 మహిళా ఓటర్లు, 127 ట్రాన్స్ జెండర్లు నమోదు అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పురుష ఓటర్లు 2,26,912 మంది, మహిళా ఓటర్లు 2,31,493 మంది, ట్రాన్స్ జెండర్లు 21 మంది నమోదు అయ్యారు. ఎందుకు సంబంధించి ముసాయిదా జాబితా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు విడుదల చేశారు. ఇది ఇలా ఉండగా కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు 2025 సంవత్సరం జనవరి నాటికి 18 సంవత్సరాలు 12న వారికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. తాసిల్దార్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చు. నవంబర్ 28 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు ఎన్నికల సంఘము అవకాశం కల్పించింది. ఓటరు జాబితా సవరణలో భాగంగా రెండు రోజులు నవంబర్ 9,10 తేదీలలో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేకంగా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బిఎల్వోలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్ల నమోదు దరఖాస్తులను స్వీకరిస్తారు. కొత్తగా ఓటు నమోదుకు ఫారం 6, తొలగించేందుకు ఫారం 7, పేరు చిరునామా, పోలింగ్ కేంద్రం మార్పులకు ఫారం 8 పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయి. నిర్ణయించిన తేదీలలో కొత్తగా ఓటర్ల నమోదుకు మార్పులు చేర్పులకు బిఎల్ఓలను సంప్రదించవచ్చు. అభ్యంతరాల స్వీకరణ ప్రారంభించారు. ప్రకటించిన ఓటర్ల జాబితాలో తప్పులు ఉన్న, అర్హుల పేరున్న నమోదు కాకపోయినా తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇందుకుగాను ఎన్నికల సంఘం నవంబర్ 28 వరకు అవకాశం కల్పించింది. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను డిసెంబర్ 24 వరకు పరిశీలిస్తారు. అనంతరం 2025 జనవరి 6న తుది ఓటర్ జాబితాను ప్రకటిస్తారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు అయ్యేందుకు దరఖాస్తులు చేసుకోవాలని గ్రామాల్లో బిఎల్వోలు తెలియజేస్తున్నారు. కొత్త ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. అర్హత ఉండి ఓటు నమోదు చేసుకొని వారిని గుర్తించి ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తులు చేసుకోని వారిని గుర్తించి ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 10,04,284 మంది ఓటర్లు నమోదు అయ్యారు. అత్యధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలో ఓటర్లు ఉండగా అత్యల్పంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గంలో 2,52,456 మంది ఓటర్లు నమోదు అయ్యారు. కోదాడ నియోజకవర్గంలో 2,46,188 మంది ఓటర్లు నమోదు అయ్యారు. సూర్యాపేట నియోజకవర్గంలో 2,45,140 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 2,60,500 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మహిళా ఓటర్లే ఎక్కువగా నమోదు అయ్యారు. శాసనసభ ఎన్నికల సమయంలో జిల్లాలో 9.85 లక్షల మంది ఓటర్లు ఉండగా లోక్‌సభ ఎన్నికల నాటికి పది పాయింటు సున్నా రెండు లక్షల మంది ఓటర్లు నమోదు అయ్యారు. ప్రస్తుతము ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల్లో విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకారము సూర్యాపేట జిల్లాలో ఓటర్ల సంఖ్య 10,04,284 మంది నమోదు అయ్యారు. ఓటర్ల నమోదు నిరంతరం ప్రక్రియగా కొనసాగిస్తున్నారు. మరో మూడు నెలలు కొత్తఓటర్లు నమోదు అయ్యేందుకు దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.


# రాజాపేట ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ కాకున్నా అయినట్లు నమోదు




మొదటి పేజీ తరువాయి...

బుధవారం బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన ధర్మ శైలజ కిరణ్ దంపతులకు మొదటగా కుమారుడు జన్మించగా రెండవ కాన్పు కోసం కుటుంబ సభ్యుల సూచన మేరకు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న నమ్మకంతో గజ్వేల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి కోసం చేరింది. ధర్మ శైలజ ఈ నెల అక్టోబర్ 14వ తేదీన రాత్రి 11:27 నిమిషాలకు డెలివరీ అయి మగ శిశువుకు జన్మనిచ్చింది. జనన ధ్రువీకరణ ప్రతం కోసం తల్లిదండ్రులు అడుగగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆన్‌లైన్‌లో నమోదు కాకపోగా రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సదరు ధర్మ శైలజ అంతకు ముందే సెప్టెంబర్ 23న 4:51 సమయానికి డెలివరీ అయి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు రాజాపేట సిబ్బంది ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేసినట్లు బయటపడింది. ఈ విషయంపై ఆందోళన చెందిన ధర్మ శైలజ కిరణ్ దంపతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.




మూడు వారాల ముందే రాజాపేట ఆసుపత్రిలో డెలివరీ అయినట్లు ఎలా తప్పుడు ధృవీకరణ చేస్తారని, తమకు కొడుకు పుడితే కూతురు పుట్టిందని గజ్వేల్ ఆసుపత్రిలో డెలివరీ అయితే రాజాపేట ఆసుపత్రిలో డెలివరీ అయినట్లు ఎలా ధ్రువీకరిస్తారని న్యాయం చేయాలని కోరినప్పటికీ 15 రోజులుగా ఏవో కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. గజ్వేల్ ఆసుపత్రిలో మగ శిశువుకు జన్మ నివ్వగా 21 రోజుల ముందే రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్ల పుట్టినట్లు కంప్యూటరీకరణ చేయడం తమ జీవితాలతో ఆడుకోవడం ఎంత వరకు న్యాయమని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని వివరాలు కోరగా 15 రోజులుగా తాము ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. తప్పుడు ఐడి నమోదుతోనే వేరే గర్భిణీ స్త్రీ పేరుకు బదులు ధర్మ శైలజ పేరు కంప్యూటర్‌లో నమోదు అయినట్లు చెబుతున్నారు. రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం కానుందని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి న్యాయం చేయాలని నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్న బాధ్యులపై, పర్యవేక్షణ పట్ల అలక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.



# అబ్కారీ శాఖ అక్రమ వసూళ్లు

మొదటి పేజీ తరువాయి...

**పతి వైన్స్‌నుంచి జబర్దస్త్ వసూల్...** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్స్‌ల నుండి పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉంది. ప్రతి నెల ఒక వైన్స్ నుంచి రూ. 23 వేలు బార్ నుండి రూ. 20 వేలు జబర్దస్తీగా వసూలు చేస్తున్నారని తెలిసింది. అయితే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న 336 వైన్స్ సుమారు రూ. 80 లక్షలు 56 బార్‌ల నుండి రూ. 20 వేలు చొప్పున సుమారు రూ. 36 లక్షలు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా వైన్స్ బార్‌ల నుండి రూ. 1 కోటికి పైగానే వసూళ్లు చేస్తున్నట్లు వినికిడి. వసూళ్ల సొమ్ము పంపకం ఇలా..!! ఇదిలా ఉంటే ప్రతి వైన్స్ నుంచి రూ. 23 వేలు, స్థానికంగా ఉన్న ఎక్సైజ్ పోలీసు అధికారులు వసూళ్లు చేస్తారని సమాచారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారురూ. 90 లక్షల వసూళ్ళు చేస్తారని సంబంధిత శాఖలోనే జోరుగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం ఆ వసూలు చేసిన సొమ్ములో ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉన్న ఓ అధికారికి రూ. 2500 ఆ తర్వాత స్థాయి అధికారికి రూ. 2000 విభజన జిల్లా స్థాయి అధికారికి రూ. 3000 మరో అధికారికి రూ. 1500ల చొప్పున మొత్తం రూ. 9 వేలు పై అధికారుల జేబుల్లోకి వెళతాయని సమాచారం. మిగతా రూ. 14 వేలలో 40 శాతం స్టేషన్‌లో ఉండే అధికారికి, రెండో అధికారికి 30 శాతం పంపకాలు చేసుకోగా మిగతా సొమ్మును క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది తీసుకుంటారని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇదే పద్దతిలో ఉమ్మడి జిల్లాలో ఉన్న 56 బార్‌ల నుంచి సుమారు రూ. 11 లక్షలకు పైగా వస్తున్న సొమ్మును కూడా అలాగే పంపకాలు చేసుకుంటారని తెలుస్తోంది. ఇలా వసూలూ చేస్తున్న అక్రమాల పట్ల వైన్ యాజమాన్యం ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేసి అక్రమ వసూలకు పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని వైన్ షాపుల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కార్డులు ఎప్పుడిస్తారో ..?

మొదటి పేజీ తరువాయి...

ఇదిలా ఉండగా దశాబ్దకాలంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి ప్రభుత్వ అధికారిక లోగోతో కుటుంబసభ్యుల ఫోటోలు కలిగిన రేషన్‌కార్డులను జారీ చేసిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా ... ఆరోగ్యశ్రీ అమలుతో పాటు ఆరు గ్యారెంటీల పథకాలు లబ్దిపొందడంతో పాటు చివరకు రుణమాఫీ పథకంలో సైతం రేషన్‌కార్డునే ప్రభుత్వ ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ ఫలాలను అమలు చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. రేషన్‌కార్డులు లేని మూలంగా అనేకమంది గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద రైతు కుటుంబాలు రుణమాఫీ పథకానికి దూరం అయ్యారు. ఆరు గ్యారెంటీల స్కీములో అమలులో భాగంగా నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ అవసరాల ఉచిత విద్యుత్‌తో పాటు సబ్సిడీపై గ్యాస్‌ను పొందలేకపోయారు. దీనికి తోడు చివరకు వృద్యాప్యక, వితంతు, దివ్యాంగుల, ఒంటరిశ్రీల పెన్షన్‌లు పొందడానికి సైతం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను రేషన్‌కార్డునే కీలకంగా ఉండడంతో నిలువ నీడ లేని నిరాశ్రులైన వితంతు మహిళలు సైతం ఆసరా పెన్షన్‌లు పొందలేకపోయిన సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేకం ఉన్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 10,739 రేషన్‌కార్డులు ఉండగా, వాటి ద్వారా 29,83,445 యూనిట్లకు రేషన్‌షాపుల ద్వారా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద పేదలకు బియ్యం పంపిణీజ జరుగుతుంది. గత మూడేండ్లుగా ఈ పథకం కొనసాగుతుంది. ఈ పథకాన్ని 228 డిశంబర్ 31 వరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. చివరి రేషన్‌షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించే రేషన్‌బియ్యం సైతం రేషన్‌కార్డులు లేక గ్రామీణ ప్రాంతాల్లోని కటిక పేదరికంలో మగ్గుతున్న పేద ప్రజానీకం రేషన్‌బియ్యం పొందలేకపోతున్నారు. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేసిన రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకుంటుండడంతో పాలకులు ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు ఆశించిన స్థాయిలో పేదల దరికి చేరడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్‌షాపుల ద్వారా 2,16,840 రేషన్‌కార్డుల ద్వారా 6,59,938 మంది సభ్యులకు సుమారుగా 4216 మెట్రిక్‌టన్నుల రేషన్‌బియ్యం ప్రతినెల పొందుతున్నారు. గత నాలుగేండ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 45వేల మంది నిరుపేద లబ్దిదారులు కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకోగా సుమారు 90వేల మంది లబ్దిదారులు ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డులో తమ పేర్లను చేర్చాలంటూ మీ సేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తులు చేసుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రభుత్వం ఇటీవల నూతనంగా అర్హులైన పేదలందరికి డిజిటలైజేషన్ కార్డు రూపేణ రేషన్‌కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అనేకమంది లబ్దిదారులు కొత్త రేషన్‌కార్డుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నిరీక్షణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిలువ నీడ లేని నిరుపేదలకు రేషన్‌కార్డులు జారీ చేసి ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు నిజమైన పేదల దరికి చేరేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో చోరీలకు పాల్పడుతున్న ముఠాలో మరో ఐదుగురు దొంగల అరెస్ట్

--రూ.15లక్షల 35వేల నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం..

పరారీలో మరో 10మంది సభ్యులు

-వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు



**మిర్యాలగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్ట్‌ను అడ్డగా చేసుకొని ఏళ్ల తరబడి విలువైన వస్తువులను చోరీకి పాల్పడుతున్న ముఠాలో మరికొందరిని అరెస్ట్‌చేయగా, తీగ లాగితే డొంక కదిలినట్లు మరికొన్ని చోరీలు వెలుగులోకి రాగా, ముఠా సభ్యులు పెరుగుతూనే ఉన్నారు. తాజాగా ముఠాలో ఐదుగురు సభ్యులను అరెస్ట్ చేసి, వారి వద్ద రూ.35లక్షల 35వేల నగదు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజువెల్లడించారు. వైటిపిఎస్ ప్లాంట్‌ను అడ్డాగా చేసుకొని రెండేళ్లుగా కొందరు ముఠాగా ఏర్పడి ఒక్కక్కటి సుమారు రూ.6.5.లక్షల విలువైనఅల్యూమినియం షీట్లను, ఐరన్ వస్తువులను దొంగిలిస్తూ వాటిని పాత ఇనుప వ్యాపారులకు అమ్మికొని కోట్ల రూపాయలు దండుకున్న ముఠా సభ్యులలో గత నెల 11న కొందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.26లక్షల నగదు, రెండు క్యాంపర్ వాహనాలను స్వాధీనంచేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన హైడ్రా అపరేటర్లు రంజిత్‌కుమార్‌వర్మ, అభయ్‌ప్రతాప్‌మౌర్యలనుపట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన పోలీసులు వారిని పట్టుకొచ్చి తమదైన విధానంలో విచారించగా మరికొన్ని దొంగతనాలు,మరికొందరు సభ్యుల వివరాలు వెలుగులోకి వచ్చాయి. వారిచ్చిన సమాచారంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ మునీర్, దామరచర్లమండలం ఇర్కిగూడెం గ్రామానికి చెందిన కంబాల అశోక్, గోపిశెట్టి అజయ్, పసుపులేటి కోటేశ్వరరావు, ప్లాంట్లో సెక్యూరిటీగార్డ్‌గా పనిచేసినపుల్లయ్యలను అరెస్ట్ చేసి నిందితుల వద్ద రూ.15లక్షల 35వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లుడిఎస్‌పి తెలిపారు. కాగా ఇదే కేసులో మరో 10మంది నిందితులు పరారీలో ఉన్నట్లు, త్వరలోనే వారిని పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు. ఈ కేసును చాకచాక్యం చేధించిన మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, సిసిఎస్ సిఐ జితేందర్‌రెడ్డి, ఎఎస్ఐ అఫ్జల్, హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌గిరి, పుష్పగిరి,ఇమ్రాన్, వహీద్, లింగారెడ్డి, సిబ్బందిని డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అభినందించారు.

## కుటుంబ సర్వే వివరాలు నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలి

: కలెక్టర్ హన్మంతరావు



**బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హన్మంతరావు అన్నారు. మండల కేంర్ద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కుటుంబ సర్వే వివరాలు నమోదుపై మాస్టర్ ట్రైనర్స్‌తో మండల స్థాయిలో ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధి విధానాలు, కార్యాచరణ గురించి వ ఇవరిస్తూ సర్వేను విజయవంతంగా నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో సర్వేను చేపట్టే విధానంపై ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కోడ్‌తో పాటు మండలం, గ్రామ పంచాయతీ, హ్యాబిటేషన్ కోడ్‌ను తప్పక నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేటర్లకు బ్లాక్‌లోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. సర్వే ప్రాధాన్యతతో అందరిని భాగస్వాములను చేస్తూ సర్వేను సమర్గంగా జరిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న ఆశయంతో ఈ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో వివరాల నమోదులో తప్పిదాలు, లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, బీబీనగర్ తహశీల్దార్ శ్రీధట్, మండల ప్రత్యేక అధికారిణి సుభాషిని, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు



చౌటుప్పల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ట్రిపుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో ఉత్తరం వైపు ఓఆర్‌ఆర్ నుంచి 40 కిలో మీటర్ల వరకు పరమితిని పెంచడం వల్ల గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, ప్రస్తుతం ఉత్తరం వైపు 20 కిలో మీటర్లకు పరిమితం చేయడం వల్ల అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ తదితర మున్సిపాలిటీలు మూడు ముక్కలుగా విభజించబడుతాయని ట్రిపుల్‌ఆర్ రోడ్డు భూ నిర్వాసితులు కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బుధవారం మొర పెట్టుకున్నారు. భూ నిర్వాసితులు బండి సంజయ్‌ను కలిసి ఈ మేరకు విన్నవించారు. అభివృద్ధి చెందుతున్న పట్టణాలు ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంతో విభజించ బడుతున్నాయని, దీంతో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. అదే ఓఆర్‌ఆర్ నుంచి 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ట్రిపుల్ ఆర్‌లో భూములు, నివాస ప్రాంతాల స్థలాలు కోల్పోతున్న బాదితులకు మార్కెట్ ధర ప్రకారమే పరిహారం అందించాలన్నారు. ఈ కార్యర్కమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగం, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, చింతల సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జాల శ్రీశైలం, జాల జంగయ్య, జాల వెంకటేశం, జాల నరసింహా, గుండెబోయిన గాలయ్య, వేణు, బోగయ్య, ప్రకాష్‌రెడ్డి, జోసెఫ్, కార్తీక్, కనకరాజు, యాదయ్య తదితరులున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 విభాగాల ఆధ్వర్యంలో దివాళీ విత్ మై భారత్-2024 సందర్భంగా మూడు రోజుల పాటు ప్రొగ్రాం ఆఫీసర్ ఎన్‌పావని, ఎ.ప్రతిభల ఆధ్వర్యంలో కొండమడుగు గ్రామంలో ట్రాఫిక్ జంక్షన్‌లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసు కేశవ ఎన్ఎస్ఎస్ బృందానికి ట్రాఫిక్ మెలకువలు చెప్పుతూ వారితో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.




## నేరాలు-దారుణాలు

### అక్రమంగా పశువుల తరలిస్తున్న లారీ పట్టివేత

చౌటుప్పల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం వాహనాల తనిఖీల్లో భాగంగా డిసిపిం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకుని తరలిస్తున్న ఎండి.అన్వర్‌పై కేసు నమోదు చేసినట్లు చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. టిఎస్11యుడి 4667 వాహణంలో విజయవాడలోని హనుమాన్ జంక్షన్ నుంచి బహదూర్‌పూరకు అక్రమంగా 61 ఆవు పిల్లలను తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన వాటిని నకిరేకల్‌లోని జియాగూడలోని పశువుల కట్టానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సింగిల్‌విండో డైరెక్టర్, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వి నియోగం చేసుకుని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, నాయకులు కురిమిండ్ల కృష్ణారెడ్డి, కుంభం సుభాష్‌గౌడ్; ఆలేటి రామ్, కొండల్; దేశం శ్రీనివాస్, కుంభం భాస్కర్, జిట్టా కృష్ణారెడ్డి, వాకిటి యాదిరెడ్డి, తంతరపల్లి ప్రదీప్, జరుపుల జయందర్ సింగ్, ఆల్వ శ్రీకాంత్‌రెడ్డి, కందాడి రవీందర్ రెడ్డి, కేంద్రం ఇంచార్జీ ఆల్వ బలవంతరెడ్డి, రైతులు తదితరులున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT : HYDERABAD**
**O.S.No. 472 of 2024**

Between :
**Narumanchi Sree Ramachandra Murthy,** S/o. N. LakhsmiNarasimha Murthy, Aged about 54 years, Occ: Pvt.Employee, R/o. H.No.2-3-18/7, Tulasinagar, Golnaka, Amberpet, Hyderabad **...Plaintiff**

And

1. The Tahsildar, ALAIR Mandal YADADRI-BHONGIR.
**2. All concerned ...Defendants**

**NOTICE TO CONCEREND PERSONS**

Whereas the plaintiffs have filed the above suit for declaration of legal heirs of late. NARUMANCHI LAKSHMI NARASIMHAMURTHY & NARUMANCHI @ CHIVUKULA SARASWATHI.in respect of suit schedule of propertyIf any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court on **25-11-2024 at 10.30 am** either in person or pleader, otherwise the suit will be determined in exparte.

**SCHEDULE OF PROPERTY**

All that the part and parcel of the land bearing Plot No.232 (Residential Zone) admeasuring 150 Sq.Yds or 125.4. Sq.Mtrs., in Survey Nos. 410/U, 410, 411, 412/U and 412 situated at Dwaraka Avenue Phase-II Gunlagudem H/o. Alari Village and Mandal, Nalgonda District and bounded by:- **NORTH:** Plot No.233, **SOUTH:** Plot No.231, **EAST:** 33' Wide Road, **WEST:** Plot No.235.

(Order of the Court)

**MEKALA DURGAIAH, Advocate**
***HIGH COURT OF TELANGANA***
OFF: Flot No; 228, 2nd Floor, L.P.T, Market, L.B.Nagar, R.R.District, Telangana-74 **Cell;-9948668713**
**Counsel for the Plaintiffs**

# చెరువు భూమి ఆక్రమణకు రంగం సిద్ధం

**కోదాడ టౌన్ ప్రభాతవార్త:**
పట్టణ ప్రజల జీవనాధారమైన పెద్ద చెరువు ఆక్రమణ పరంపర అధికారుల నిర్లక్ష్యంతో కొనసాగుతున్న వైనం నెలకొంది. గ్రామ పంచాయతీగా ఉన్న కోదాడ నేడు విద్య వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడంతో భూముల విలువలు పెరగడం కొందరు అక్రమార్కుల కన్ను కోదాడ పెద్ద చెరువుపై పడింది. ఇప్పటికే వందలాది ఎకరాలు ఆక్రమణకు గురికాగా తాజాగా పూర్వ జాతీయ రహదారి వెంట రామ్ రెడ్డి పాలెం సమీపంలో ఆక్రమణలకు కొందరు ప్రయత్నిస్తున్న వైనం వెలుగులోకి వస్తుంది. గతంలో ఈ ప్రాంతంలో గుర్తు తెలియని ఆక్రమణదారులు చెరువుల్లోని వృక్షాన్ని సైతం తొలగించి మట్టిని పోసిన నేటికీ రెవెన్యూ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు కానీ సరియైన చర్యలు తీసుకోకపోవడంతో మరింతగా ఆక్రమణల ప్రదేశంలో మట్టిని పోస్తూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. మున్సి పల్ వ్యర్థాలతోపాటు పట్టణంలోని పాత ఇళ్ళను కూల్చిన సమయంలో వచ్చే వ్యర్థాలను రాత్రికి రాత్రి చెరువు ఒడ్డున పోసి ఆక్రమణకు పాల్పడుతున్నారు. ఆక్రమణకు ప్రయత్నిస్తున్న ప్రదేశానికి సమీపంలోని డివైడర్లు ప్రారంబం కావడంతో భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు జరిగినా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ విషయంపై ఎన్ఎస్పి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రాత్రి సమయంలో ఆక్రమణల కొరకు ప్రయత్నించడంతో తాము ఎవరిపై చర్యలు తీసుకోవాలని




తెలియడం లేదని వారు చెప్తున్నారు. ఒకనాటి జాతీయ రహదారిగా ఉన్న ఈ రహదారి వెంట నిత్యం రెవెన్యూ డివిజన్ స్తాయి అధికారులు, మండల స్థాయి అధికారులతోపాటు జిల్లా స్థాయి అధికారులు సైతం వివిధ పనుల నిమిత్తం ఈ ప్రదేశం సమీపంలో వెళ్తున్నప్పటికీ అధికారుల దృష్టికి రాకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ మున్సి పల్ అధికారులు జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకోనట్లైయితే భవిష్యత్తులో చెరువు మరింత కబ్జాకు గురి కాగలదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మాదిగ ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలి

*నడిగూడెం,అక్టోబర్30,ప్రభాతవార్త :*



నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 4న జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెర్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ ఏపూరి రాజుమాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెర్పీఎస్ మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోషయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో వెంటనే ఎస్సీల వర్గీకరణ అమలు చేయాలన్నారు. వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్‌లు జారీ చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, దేశంలోనే మొట్టమొదటగా వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణను అమలులోకి తీసుకురాకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు మరో పోరాటానికి సిద్ధంకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, నాయకులు కృష్ణమాదిగ, చేకూరి నాగరాజు, బన్ని, శ్రీధర్, యశ్వంత్, శ్రీపతి, వంశీ, మాదిగలు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**నడిగూడెం,అక్టోబర్30,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని మండల బీజేపీ ఉపాధ్యక్షుడు బండారు వీరబాబు అన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఉండేందుకు ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారిని మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు ఏర్పాటు చేసిన కమిటీలు న్యాయబద్ధంగా సర్వే చేసి అధికారులకు సరైన నివేదికలు అందజేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని వీరబాబు కోరారు. యేండ్ల తరబడి ఇండ్ల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి 3,500ల ఇండ్లు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో అక్టోబర్ నెలలో పుట్టినరోజులు జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల



పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, అమృత రెడ్డి, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్ రావు, భ్రమరాంబ, శోభ, లక్ష్మీ నరసయ్య, గడ్డం నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం సర్వే పూర్తి చేయాలి



**మునగాల ప్రభాతవార్త:** 100 శాతం సర్వే పూర్తి చేయాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 1 నుండి 3 తారీకు వరకు ఇండ్ల జాబితా తదుపరి నవంబర్ 6 తేదీ నుండి శిక్షణ పొందిన ఎన్మరేటర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. ఈ సర్వేలో ఏ ఒక్క నివాసగృహం మినహాయించకుండా 100 శాతం సర్వే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం ఈ శిక్షణ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ రమేష్ శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రూప, తహసిల్దార్ సత్యనారాయణ, ఏవో రాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ శైలజ, రెవిన్ ఇన్‌స్పెక్టర్ రామారావు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ కృషి

**కోదాడ టౌన్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గంతో పోరాడి నిరంతరం ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్కే నయుం తెలిపారు. బుధవారం విద్యుత్ ఛార్జీల పెంపుని అడ్డుకోవడంలో బీఆర్ఎస్ విజయం సాధించిందని ఆ పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదవేల కాలంలో ఎలాంటి విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం మోపలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై రూ.18వేల కోట్ల విద్యుత్ చార్జీల పెంపుకు ప్రతిపాదించగా ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ సమర్థవంతంగా ఎదుర్కొని ప్రభుత్వ ప్రయత్నాన్ని నిలవరించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## ఎంజ్యూమరేటర్‌లకు శిక్షణ

*నడిగూడెం,అక్టోబర్30,ప్రభాతవార్త :*



నవంబర్ 6 నుంచి చేపట్టే సోషియో ఎకనామిక్ సర్వేపై మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం ఎంజ్యూమరేటర్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్టు అధికారి, మండల ప్రత్యేకాధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ .. ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం పేర్కొన్న 56 అంశాలపై పూర్తి సమాచారం సేకరించాలని, శిక్షణ సందర్భంగా ఎంజ్యూమరేటర్‌లను ఆదేశించారు. సర్వేలో ఎక్కడ కూడా లోపాలకు తావు ఇవ్వవద్దనిఅన్నారు. 56 అంశాలను పకడ్బందీగా సర్వే చేయాలని అన్నారు. ఎంజ్యూమరేటర్‌ల సందేహాలను నివృత్తి చేసి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఉపేందర్, పిచ్చయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం,అక్టోబర్30,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవాలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణ మండప నిర్మాణానికి దాత ముందుకు వచ్చి బుధవారం విరాళం ప్రకటించారు. కోదాడకు చెందిన ఓరుగంటి రాంప్రసాద్ 50 కట్టల సిమెంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ అద్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## సౌత్ జోన్ టోర్నమెంట్‌కు ఎంపికైన కిట్స్ విద్యార్థినిలు

*కోదాడ ప్రభాతవార్త:*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు సౌత్ జోన్ కబడ్డీ టోర్నమెంట్స్కు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ బుధవారం తెలిపారు. నవంబర్ 20వ తేదీ నుండి అలగప్ప యూనివర్సిటీలో జరగనున్న టోర్నమెంట్‌కు కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్ విద్యార్థినులు గుజ్జ నవ్య, తిమ్మారెడ్డి భవానిలు ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిక అయిన విద్యార్థినులను చైర్మన్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అధ్యాపకులు అభినందించారు.

నల్లగొండ




# పేద బిడ్డల చదువుకు హంస ఫౌండేషన్ అండ

*నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

హంస ఫౌండేషన్ ఛైర్మన్ చెరుకు లక్ష్మి నల్లగొండ నవ్య హాస్పిటల్‌లో పేద విద్యార్థులకు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కటిక పేదరికంలోనూ సడలని పట్టుదలతో ఎట్టి పరిస్థితుల్లో ఎంబిబిఎస్ సీట్ కొట్టాలని పడ్డ శ్రమ సాధించిన విజయం అన్నారు. నార్కట్పల్లి మండలం పెరుమాండ్ల బావికి చెందిన షేక్ అల్తాఫ్ ఏ రోజుకా రోజు కూలి చేసుకునే నిరుపేద ముస్లిం కుటుంబం ఎంబిబిఎస్ సీట్ సిద్దిపేటలోని సురభి మెడికల్ కాలేజీలో తెచ్చుకున్నారు. కోచింగ్‌లు లేకున్నా గమ్యం రీచింగ్ సాధ్యమని పేదరికంలోనూ నిరూపించిన సూపర్ యంగ్ స్టార్ అని పేర్కొన్నారు. నల్గొండ పట్టణానికి చెందిన కుడతల స్పందన తండ్రి మరణించిన, తల్లి పట్టణంలోని మున్సిపాలిటీలో చిన్న ఉద్యోగం చేస్తున్న పట్టుదలతో చదివి పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్ల మెడికల్ కాలేజీలో సీటు తెచ్చుకుంది. ఇద్దరికీ హంస ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇద్దరికీ చెరో 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నిరాటంకంగా వాళ్ళ చదువు కొనసాగడానికి భవిష్యత్తులో కూడా హంస ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే చాంద్, కొండేటి మురళి, శివకుమార్ రాజు, నవీన్ రెడ్డి, సురేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.




# బెల్లం,అలం పట్టివేత

### రెండు ఆటోలు స్వాధీనం, ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా నేరుగూడెం మండలం జోడుబాయ్ తండాలో నాటుసారా తయారీకి నల్లబెల్లం సరఫరా అవుతుందనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ టీమ్ బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో బెల్లంతోపాటు అలం, రెండు ఆటోలను ,ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా దేవరకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌టిఎఫ్ టీమ్ ఎస్సై బాలరాజ్ టీమ్ దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి వినియోగించే 450 కిలోల నల్ల బెల్లం, 50 కేజిల అలం, 10 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. జోడుబాయ్ తండాలలోకి తీసుకవెలుతుండగా బెల్లాని పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి జోడు భాయ్ తండాకు కారులో వచ్చిన బెల్లాన్ని ఆటోల్లోకి తరలిస్తున్న క్రమంలో ఎక్సైజ్ పట్టుకుంది రూ. 50 వేల విలువ చేసే బెల్లం, అలంతో పాటు రూ. 4 లక్షల విలువ చేసే రెండు ఆటోలను, రూ. 5 లక్షల విలువ చేసే కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో కేశవత్ శ్రీను, కుమారులను అరెస్టు చేశారు. బెల్లం, అలంను పట్టుకున్న టీమ్‌లో ఎస్‌టిఎఫ్ ఎస్సై బాలరాజుతో పాటు హెడ్ కానిస్టేబుల్ విజయ కృష్ణ, కానిస్టేబుళ్ల యాదగిరి, కౌశిక్‌లు పాల్గొన్నారు. బెల్లాన్ని పట్టుకున్న ఎస్‌టిఎఫ్ టీం ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్‌రావులు అభినందించారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు

### శాసన మండలి ఛైర్మన్, గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి జరుపుకుంటామని ఆయన చెప్పారు. అజ్ఞానాంధకారాన్ని పారదోలి జ్ఞానపు కాంతులు ప్రసరింప జేయాలనే తత్వాన్ని దీపావళి నేర్పుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ దీపావళి పండుగను తగు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*



"చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ" సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు జ్ఞానదీపం వెలిగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కోరుకున్నారు. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండుగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఇంటింటి సర్వేను పారద్శకంగా చేపట్టాలి : అదనపు కలెక్టర్ గంగాధర్

*చౌటుప్పల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే క్షేత్ర స్థాయి సిబ్బందికి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే లక్ష్యం, వివరాల సేకరణ, ఆన్‌లైన్ నమోదు తదితరాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రవీందర్, ఎంపిడిఒ యాకుబ్ నాయక్, ఎంపిఒ అంజిరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

## చౌటుప్పల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలంలో పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఆర్డిఓ కార్యాలయం ముందు రైతులు, రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గు కృష్ణారెడ్డి, ఆకుల ధర్మయ్య, సంజీవరెడ్డి, అలివేలు, గోపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, కొండె శ్రీశైలం, బండారు నర్సింహా, సందీశ్వర్ తదితరులున్నారు.




## నూతన జాతీయ విద్యావిధానం 2020 ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

*నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యావిధానం 2020 ఉపసంహరించుకోవాలని టిఎస్‌యు, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పోలె పవన్, మాట్లాడుతూ... అడ్డు అదుపులేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ, విద్యా కార్పోరేటీకరణని అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్, స్టైఫండ్లు ఆపివేశారని. ఎయిడెడ్ కాలేజీలకు, పాఠశాలకు ప్రభుత్వ నిధులను ఆపివేశారని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు మెజారిటీ మత ఉన్మాద విద్యాసంస్థలకు ప్రభుత్వ దాతృత్వ భాగస్వామ్యం పేరుతో ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతున్నదని విద్యారంగంలో వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వం పనిచేయడం చేస్తుందన్నారు. చరిత్రను సామాజిక శాస్త్రాలను వక్రీకరించడం, ప్రకృతి శాస్త్రాలలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠాలను తొలగించడం జరుగుతుందని, అలాగే పరిపాలన యంత్రాంగం ద్వారా కుల, మత, వర్గ ఆధిపత్యాల భావజాలాన్ని, అలాగే భాష లింగ ఆధిపత్యాలను ప్రవేశపెట్టి భారత దేశంలోని వైవిధ్యభరితమైన భిన్నమైన తాత్విక, మత విశ్వాసాలను అంతంచేసి ఏకశిలా సదృశ్యమైన హిందుత్వ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం చేస్తున్నారని తెలిపారు. కాలేజీలలో, యూనివర్సిటీలలో పరిశోధనా సంస్థలలో స్వయం ప్రతిపత్తిని తొలగించి, విద్యార్థుల, ఉపాధ్యాయుల, అధ్యాపకుల, ప్రజాస్వామిక హక్కులను కాలరాచి వేయడం కొనసాగుతున్నదని దుయ్యబట్టారు. విశ్వ విద్యాలయాలలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టిస్, పాఠశాల విద్యలో వాలంటీర్లు, కౌన్సిలర్ల పేరు మీద సంఘ పరివార్ తమ కార్యకర్తలని చొప్పించడానికి ప్రాతిపదికలుగా మారుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహ్మద్ సోహెల్ రాజేశ్వరి, మమత, లక్ష్మి, బొర్ర మధుకర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మికురాలి కుటుంబానికి అండగా నిల్చిన ఎయిమ్స్ సిబ్బంది

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన గాండ్ల కవిత ఎయిమ్స్ ఆసుపత్రిలో సెకూ ర్యిటీ గార్డుగా విధులు నిర్వహిస్తుంది. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న ఎయిమ్స్ సిబ్బంది బుధవారం కవిత కుటుంబాన్ని పరామర్శించి వారు సమకూర్చిన రూ.1.8 0 లక్షల నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు తోటి సిబ్బంది అందజేశారు.

# సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

**చండూరు,30అక్టోబర్,ప్రభాతవార్త:**

దీపావళి పండుగ సందర్భంగా బుధవారం స్థానిక సన్‌షైన్ పాఠశాలలోని విద్యార్థినీలు స్వయంగా తయారు చేసిన మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి వాటి గొప్పదనాన్ని తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా చిన్నారి విద్యార్థులు హ్యాపీ దీపావళి అక్షర మాల ఆకారంలో కూర్చొని అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ దీపావళి పండుగ అనేది సత్యభామ నరకాసురున్ని వధించి ప్రజలకు మంచి చేసిన సందర్భంగా జరుపు కుంటారని , దీపాలు వెలిగించడం ద్వారా చీకటిని తొలగించి ప్రజల జీవితాల్లో వెలుగు నింపవచ్చన్నారు.ఎంత గొప్ప కార్యక్రమమైనా చిరు దీపాన్ని వెలిగించి ప్రారంభించడం ద్వారా దీపంయొక్క గొప్పదనాన్ని మనం గుర్తించాలని అన్నారు.ఈ సందర్భంగా బాణాసంచాకాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



కరస్పాండెంట్ కొడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవార ం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట చేతికి అందుతుందో లేదో అని ఎప్పుడు ఎండ వెళ్తుందో ఎప్పుడు వాన కురుస్తుందో అని రైతులు సందిగ్ధంలో ఉన్నారని, పండించిన పంటను వెంటనే సిసిఐ కేంద్రాలకు పంపించాలని ప్రభుత్వం చెప్తున్నా కానీ సిసిఐ కేంద్రాలకు పత్తిని తీసుకువెళితే ఏ ఒక్క అధికారి కూడా అందుబాటులో ఉంట్లేదని, అసలు ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకుఏ స్థితిలో కూడా లేదని రైతులు కూలీలకు డబ్బులు కూడా ఎల్లించుకునే పరిస్థితిలో లేరని అవేదన వ్యక్తం చేశారు.దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి క్వింటాకు రూ.10000 ఇచ్చి మండలంలోని సిసిఐలలో కొనుగోలును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఐకేపి కేంద్రాల్లో రైతులనుండి వడ్లు కొనుగోలు చేయాలని కోరారు.కార య్రక్రమంలో మండల కమిటి సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, బొల్లెద్దు సైదులు, శంకర్, శ్రీను, హుస్సేన్, భాష, శంకరయ్యపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త*




సమాజంలో యాదవుల ప్రాముఖ్యను గుర్తించి సదర్ సమ్మెళణాన్ని అధికారికంగా నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ నార్కట్‌పల్లి మండల యాదవులు మంగళవారం స్థానిక నల్లగొండ చౌరస్తాలో ముఖ్యమంత్రి మరియు జిల్లా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వెంకన్న, కొమ్మనబోయిన మల్లేష్,సతీష్, కన్నెబోయిన సైదులు, నర్సింహ్మా, మట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు, జెనిగె కనకయ్య,పర్రెపాటి యాదగిరి, లింగస్వామి, సత్యం, దుబ్బాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలంలో వైద్య ఖర్చుల నిమిత్తం పలువురికి సిఎంఆర్‌ఎఫ్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫార్సుతో పలువురికి మంజూరు అయిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కరంటోతు దేవేందర్‌కు రూ.60 వేలు, వీరబ్రమం కిరణ్‌కుమార్‌కు రూ.33 వేల చెక్కులను ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరంటోతు రాజేందర్, రాథోడ్, సరిపల్లి శైలజ సత్యనారాయణ, పేరుమల్ల క్రాంతి, ఈద శంకరయ్య, మహేష్, యాదయ్య, అంజయ్య, నర్సింహా తదితరులున్నారు.



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ హన్మంతరావు

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హన్మంతరావు అధికారుకలు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం బ్రాహ్మణపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందరి ్శంచి కొనుగోళ్ల పనితీరు, కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను తెలుసుకున్నారు. వేగవంతంగా తూకాలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే లిఫ్టింగ్ చేసి మెరుగైన సౌకర్యాలను రైతుకలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎబిన్ శ్రీనివాస్, సిసిలు తదితరులున్నారు.






## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

*చండూరు రూరల్,30అక్టోబర్,ప్రభాతవార్త:*



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని అమ్మ ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షులు బరిగెల ఉమా శ్రీనివాస్ సూచించారు.మండలంలోని కొండాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిసునతన్న విద్యార్తులకు నోట్ పుస్తకాలు, పెన్నులు ఉచితంగా ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలుతో కలిసి పంపిణి చేశారు.ప్రతి పేద విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, జనగాం పావని,ఎం.నిర్మల,కట్ట రామకృష్ణ, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

....కొరిమి ఓంకారం



**చండూరు,30అక్టోబర్,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని కోటయ్యగూడెం గ్రామానికి చెందిన కొంక వెంకన్నకు మంజూరు అయిన 56వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట వరం అని, అనారోగ్యంతో బాధపడేవారికి వైద్యఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సిఎం రిలీఫ్‌ఫండ్‌ను ఊరటనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్‌లు మేకల యాదయ్య, మేకల వెంకన్న, గంట తులసయ్య, నాయకులు కావలి సురేష్, వరికుప్పల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త*

నేటి పోటీ ప్రపంచంలో తమకు అంటూ ఒక స్థానాన్ని నిలుపుకుని ఇనలదొక్కుకోడానికి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆంగ్లంలో పటుట సాధించాలని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥జి.యాదగిరి అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యఇక్తత్వ వికాస కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని అద్భుతమైన తనదైన శైలిలో విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని మెలకువలను విశదీకరించారు.విద్యార్థుల్లో గొప్ప మానసిక వ్యక్తిత్వ లక్షణాలతో వెలుగులు నింపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ సమీపంలోని అర్జాల బావి, ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్ల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. తేమ శాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులువారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులుజమ చేస్తామని తెలిపారు. సన్నదాన్యానికి దొడ్డ దాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తుందని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇంకా ఎక్కువ లారీలను పంపించడం జరుగుతుందని, అలాగే గోదాములలో ధాన్యం అన్‌లోడ్ జాప్యం జరగకుండా తక్షణమే అన్‌లోడ్ చేసుకోవాలని ఆమె మిల్లర్లతో కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోలు వేగవంతంతో పాటు, ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు, తదితరులు ఉన్నారు.

# సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి


–జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తెలిపారు. బుధవారం భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీ, వలిగొండ మండలంలో జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్, అంగన్వాడీ టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో నైపుణ్యంతో పాటు సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని తెలిపారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా ఉంటూ ఓపిగ్గా, మన బాధ్యతగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీట్ల వీరారెడ్డి మృతి పట్ల పలువురు నాయకుల సంతాపం

*బీబీనగర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మీదేవిగూడెంకు చెందిన బిట్ల వీరారెడ్డి తన వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్ ప్రమాదంలో మరణించారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, రావమల్ల శ్రీనివాస్, తంతరపల్లి అంజయ్య, గోళి సంతోష్‌రెడ్డి, మిట్టు, బాలరాజు, రాము, శ్రీనివాస్‌రెడ్డి, గద్దం బాల్‌రెడ్డి, వాకిటి సంజీవరెడ్డి తదితరులున్నారు.

## ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

*ఆలేరు ప్రభాతవార్త:*



ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం అని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టి రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించినందుకు, బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ శ్రేణులు మిఠాయిలుతో ఘనంగా సంబురాలు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రాంప్రసాద్, కోటగిరి, పాండరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొరకప్పుల కిష్టయ్య, పత్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన మేకల వెంకన్న కుమారుడి వివాహ రిసెప్షన్‌కి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన వంగూరి నర్సింహ కుమార్తె ప్రధానం వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులని ఆశీర్వదించారు.

## కుటుంబ సర్వే సిబ్బందికి శిక్షణ

*కేతేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*




నకిరేకల్ మండలంలోని కేతేపల్లి రైతు వేదికలో సమగ్ర సామాజిక ఆర్థిక ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ బి. శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఏఓ బి. పురుషోత్తం, మండల అధికారులు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు హాజరు కావడం జరిగింది.

## చెత్తా చెదారాన్ని తొలగించిన కాంగ్రెస్ నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద పేరుకపోయిన చెత్తా.. చెదారాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకుల చొరవతో తొలగించారు. బాలుర వసతి గృహం వద్ద అసౌకర్యంగా చెత్తా, చెదారం పడిఉందని తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి జెసిబి సహాయంతో చెత్తా.. చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో నియోజవకర్గంలో వసతి గృహాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, వార్డెన్ సుధాకర్, ఏపూరి సతీష్, రత్తిపల్లి యాదయ్య, వీరమల్ల స్వామి, గునిగంటి రాజు, బద్దుల యాదగిరి, చిలువేరు గాలయ్య తదితరులున్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న తుర్కపల్లి మండల వాసులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని డిపీసీ కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో తుర్కపల్లి మండలం గంధమల్ల, గొల్లగూడెం, ములకలపల్లి గ్రామాలకు చెందిన యువకులు రక్తదానాన్ని చేశారు. గంధమల్ల గ్రామానికి చెందిన జింకల ఎల్లేష్ యాదవ్, వేముల మల్లేష్, భూనారి మల్లేష్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ పాల్గొన్నారు.

## సమగ్రంగా సర్వే చేపట్టాలి

### - తహసీల్దార్ కృష్ణయ్య

నిడమనూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో సమగ్రంగా సర్వే చేపట్టాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయాలు, అన్ని కులాలకు సంబంధించిన సమగ్రంగా ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు. న్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు మాస్టర్ శిక్షణ ఇచ్చారు. ఈ సర్వేలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో ప్రతి కుటుంబాన్ని కలిసి వివరాలు సేకరించి పొందు పరచడం జరుగుతుందన్నారు. వివిధ అంశాలపైన సరైన అవగాహనతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వానికి పథకాలు చేపట్టడంలో ఈ అంశాలు కీలకమని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, మండల పరిషత్ అధికారి వెంకటేశం, సూపరింటెండెంట్ రమేష్, సాయిప్రసాద్, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకన్న, రాధాకృష్ణ, అర్‌ఐ రాజిరెడ్డి, ఎస్‌వో సైదాచారి, ఐబీ ఏఈ ప్రవీణ్‌రాజ్, ట్రైనర్ సుదర్శన్, కోటయ్య, ముని, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



## 1వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 30:

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జెడ్‌పీహెచ్‌ఎస్ హాలియా ప్రథమ ప్రధానోపాధ్యాయులు ముదుంబై రామానుజాచార్యులు ప్రథమ




వర్ధంతి సందర్భంగా నవంబర్ 1వ తేదీ నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గ పాఠశాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు జెడ్‌పీహెచ్‌ఎస్ హాలియా పూర్వ విద్యార్థులు తెలిపారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గవర్నర్‌గా, ప్రముఖ గాయకులుగా, సద్గుణ సంస్కర్త, సామాజిక సేవకులుగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా, ఉత్తములుగా రామానుజాచార్యులు తీర్చిదిద్దారన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ జలీల్, షరీఫ్, మలిగిరెడ్డి నాగిరెడ్డి, అనుముల మండల పీఈటీ, పీడీలు వెంకట్‌రాంరెడ్డి, యడవల్లి రాంబాబు, రవి, గిరి, మాంగ్యా, సురేష్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బందికి దీపావళి కానుకలు

### దానగుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ సిబ్బంది ప్రజల కోసం గ్రామంలో పారిశుధ్యం పనులను నిర్వర్తిస్తూ పట్టణ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామ పంచాయితీ సిబ్బంది సేవలను గుర్తించి వారికి దీపావళి కానుకలు అందించడానికి, అదే విధంగా మిషన్ పరివర్తన కార్యక్రమంపై అవగాహన కల్పించడానికి శ్రీ చేతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి దీపావళి కానుకలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందికి ఉదార స్వభావంతో కానుకలను అందజేయడం పట్ల వెంకట్‌రెడ్డిని అభినందించి అందరూ ఇటువంటి దానగుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. అదే విధంగా నేటి యువత గంజాయి మరియు మాదకద్రవ్యాలకు అలవాటు పడి మరో లోకంలో విహరిస్తున్నారని ఆటువంటి వారిలో మానసిక పరివర్తన తీసుకువచ్చి మంచి పౌరులుగా తీర్చే బాధ్యతను నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ చేపట్టిందని, మిషన్ పరివర్తన లో భాగంగా అటువంటి వారు ఎవరు తారసపడినా తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న మోసాలను వివరించి అటువంటి వాటి బారిన పడకుండా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సుభాన్, ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్.సి.రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు జాస్మిన్, రఘుపతి రెడ్డి, నరసింహ, చందన, గ్రామ పంచాయితీ సిబ్బంది శంకర్, నరసింహ, ఎల్లయ్య, షకీల్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కరాటే పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన గాంధీజీ విద్యార్థులు

### ...అభినందించిన ఎస్ఐ వెంకన్న

చండూరు, 30అక్టోబర్, ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ జిలనఅల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 కరాటే జిల్లా జట్టు ఎంపికలో పోటీల్లో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికై, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారు. కరాటే మాస్టర్ శ్రీధర్ శిక్షణలో శిక్షణ పొందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు అండర్ 14లో సిహెచ్ విష్ణు, ఎం.చక్రధర్, అండర్ 17లో ఎం.శ్రీనిధి జిల్లా కరాటే జట్టుకు ఎంపికయ్యారు. నవంబర్ 2,3,4 తేదీల్లో సంగారెడ్డిలో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. కాగా వి. ఐశ్వర్య, ఎన్ గోపిలతలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల్లో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్ఐ వెంకన్నగౌడ్ ఐదుగురు విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించి, బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకుం-రావాలని అన్నారు. విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### ..ఎస్ఐ వెంకన్నగౌడ్

చండూరు, 30అక్టోబర్, ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు జనవరి 1నుండి ప్రారంభించిన నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం దీపావళి పండుగను పురస్కరించుకుని రెండు రోజుల ముందుగానే బుధవారం




స్థానిక విద్యాసంస్థల యందు 11వ నెల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ వెంకన్న హాజరై మాట్లాడుతూ శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీకి ఆదర్శవంతమైన వ్యక్తి అని, సమాజంలో డబ్బులు ఉన్నవారందరూ సేవ చేయరని, సేవ చేయాలనే ఆలోచన ఆయనకు రావడం అభినందనీయమని నిరుపేదలకు శ్రీనివాసులు చేస్తున్న సేవ గొప్పదని కొనియాడారు. ఏ ఆసరా లేని నిరుపేదలను చూస్తే బాధగా ఉందని, వారికి త్వరలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మంచి కార్యక్రమం చేస్తానని ఎస్ఐ తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ సేవలను చేసే శక్తి భగవంతుడు ప్రసాదించాలని , రోజురోజుకు రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, కోడి ప్రీతి, కోడి శృతి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి , పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది

### బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్

నకిరేకల్ 30 ప్రభాతవార్త

నకిరేకల్ బిఆర్‌ఎస్ క్యాంప్ కార్యాలయంలో సిలువేరు ప్రభాకర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కాని ఆచరణ సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలతో 420 హామీలతో రాష్ట్ర రైతన్నలను మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి రెండు పంటలకు 15000 రూపాయలు రైతు భరోసా ఇస్తామని చెప్పి వానకాలం ధాన్యం మార్కెట్‌లోకి వచ్చాక కూడా మీనమేషాలు లెక్కిస్తూ సబ్ కమిటీల పేరు మీద కాలయాపన చేస్తూ రైతుల ఉసురు తీస్తుందని తెలిపారు. మీ మాయ మాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన పాపానికి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు అయిందని రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇవాళ తెలంగాణ రైతాంగం ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే లాఠీలు, కేసులు, జైల్లతో



సమాధానం చెప్పాలని చూస్తే తెలంగాణ రైతన్నలకు లాఠీలు, తూటాలు, అక్రమ కేసులు, జైలు కొత్త కాదని రైతుల హామీలు అమలు అయ్యేదాకా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని రైతుల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకోకముందే రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా దీపావళి పండుగ లోపు రైతు భరోసా ఇచ్చి 2 లక్షల పైనున్న రుణాలను మాఫీ చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరారు.

## సీఎంకు శుభాకాంక్షలు

ఆలేరు ప్రభాతవార్త:

దీపావళి వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయితో దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజల అందరికీ సకల శుభాలు సంపదలు విజయాలు కలగాలని, ప్రజల జీవితాలు శోభాయ మానంగా వెలుగొందాలి, ప్రతి ఇంట ఆనంద కాంతులు విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## డాక్టర్ అభయ హంతకులను పట్టుకొని శిక్షించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుదాం...!

-ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆర్.జనార్ధన్,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు

రాజాపేట, అక్టోబర్ 30 (ప్రభాతవార్త) :

పశ్చిమబెంగాల్ ఆర్‌జీకర్ ప్రభుత్వ హాస్పటల్‌లో డాక్టర్ అభయ రేప్ అండ్ మర్డర్ చేసిన హంతకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడటంలో నిమగ్నమై ఉన్నాయని, అందుకు ఘటన చోటుచేసుకొని రెండు నెలలు దాటినప్పటికి నేటికి దోషులను పట్టుకోకపోవడమే నిదర్శనమని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజులు సస్పష్టం చేశారు. డాక్టర్ అభయ హంతకులను కఠినంగా శిక్షించాలని, పని స్థలాలలో మహిళ కార్మికులకు, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు నేషనల్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాజాపేట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ డాక్టర్లు, స్టాఫ్‌తో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్, నాగరాజులు మాట్లాడుతూ బీజేపీ మోదీ నాయకత్వంలోని పాలనలో ఇప్పటికే మహిళలపై చివరికి అడవులలో కాయ గడ్డలు తింటూ బ్రతికే మణిపూర్ లాంటి చోట ఆదివాసీ మహిళలను బట్టలూడదీసి నగ్నం గా ఊరేగించి హత్యాచారం హత్యలు చేసిన దుర్మార్గమైన ఘటనలు అనేకం జరిగాయన్నారు. ఇప్పటికైనా అభయ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్, ప్రేమలత, విజయలక్ష్మి, చైతన్య, సౌమ్య, మానస, నిర్మల, ఉషారాణి, జానకిరామ్, మహేశ్వర్, సౌమ్య, సత్యనారాయణ, దయామణి, ఆలేఖ్య, సులోచన, ఉపేందర్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, జిల్లా నాయకులు ఎమ్మ బాలరాజు, కాకల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## పలు వార్డులలో సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మెన్

నకిరేకల్ 30 (ప్రభాతవార్త)

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సమస్యలు పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్‌గౌడ్ మరియు



కౌన్సిలర్లు దైద స్వప్న రవిందర్, రాములమ్మ సైదులుగౌడ్‌తో కలిసి ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న మంచినీటి ట్యాంక్ మరియు వీధి దీపాలు వెలగడం లేదని గమనించి తక్షణమే మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర వాటర్ ట్యాంక్ ప్లాట్‌ఫారం ఎత్తు లేపడం జరిగింది. పలు వార్డులు తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరించి తగిన చర్యలు తీసుకుంటూ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి కేసులో ఆరుగురి అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడులో ఈనెల 27న 6 టివి రిపోర్టర్ వెచ్చ సందీప్‌పై దాడి చేసి కత్తులతో పొడిచిన కేసులో 6 గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 టివి రిపోర్టర్‌గా పని చేస్తున్న వెచ్చ సందీప్ దాడి కేసులో అరెస్ట్ అయిన 6 గురు నిందితుల్లో ప్రధాన నిందితుడు షేక్ జహంగీర్ బాబా స్నేహితులుగా ఉండేవారని తెలిపారు. అయితే ఇరువురు స్నేహితుల మధ్య కొన్ని సంఘటనల వల్ల మనస్పర్థలు ఏర్పడి ఒకరిపై ఒకరు గొడవ చేసుకొని పాలకీడు పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పోలీస్ కేసుల్లో భాగంగా వెచ్చ సందీప్‌కుమార్‌కు కోమటికుంట గ్రామస్థులు మద్దతుగా నిలిచి జహంగీర్‌కు వ్యతిరేకంగా మారడంతో నచ్చని జహంగీర్ బాబా సందీప్‌కుమార్‌ను ఎలాగైనా అంతం చేయాలని కక్ష పెంచుకొన్నాడన్నారు. ఈ విషయంలో దాడి జరిగిన రోజు తన స్నేహితులైన రత్నావత్ ఫణి, ఉబ్బపల్లి సందీప్, బానోతు సైదులుతో కలిసి వరుసకు బంధువైన షేక్ సైదులు చికెన్ షాప్‌కు వెళ్లగా అతను జహంగీర్‌తో సందీప్ నీ గురించి చెడ్డగా మాట్లాడుతున్నాడు అతన్ని ఏదైనా చేయమని జహంగీర్‌ను మాటలతో రెచ్చగొట్టగా ఆవేశంతో అక్కడ ఉన్న చికెన్ కత్తిని తీసుకొని బండిలో పెట్టుకొని వెచ్చ సందీప్ ఇంటికి కోపంతో వెళ్లాడన్నారు. ఇంట్లో ఉన్న సందీప్‌ను పిలిచి ఎందుకు నన్ను బదనాం చేస్తున్నావు జాన్‌పహాడ్ అనేది నా అడ్డా, నిన్ను చం పుతాను అంటూ ఆవేశంతో బండిలో ఉన్న కత్తిని తీసుకొని సందీప్‌పై దాడి చేసి పలుచోట్ల కోపంతో నరికాడన్నారు. దాడితో గాయాలపాలైన సందీప్ అరవడంతో చుట్టు పక్కల వాళ్ల రాగా జహంగీర్, ఫణి ఇద్దరు వెచ్చ సందీప్ స్కూటి వేసుకొని పారిపోయారన్నారు. ఈ విషయంలో బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని నిందితులు జహంగీర్, ఫణి వీరికి సహకరించిన ఉబ్బపల్లి సందీప్, షేక్ సైదులు, బాణోతు సైదులు, సలావుద్దీన్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక ఎర్టిగా కారు టిఎస్ 29ఆర్ 6111తోపాటు 2 మోటార్ బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు, దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ చేసిన ట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాలకీడు ఎస్ఐ లక్ష్మినర్సయ్య, ఏఎస్ఐ బలరాంరెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు మద్దతు ధర అందిస్తాం

...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు,30అక్టోబర్,(ప్రభాతవార్త):

ఖరీఫ్ సీజన్‌లో వరి,పత్తి పంటలు సాగుచేసిన ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చొరవ చూపుతామని నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం



ఆయన మునుగోడు మండలంలోని మునుగోడు, పులిపలుపుల , గూడపూర్ ,ఊకొండి ,కచలాపురం గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చిన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వందశాతం అందుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తే తన దృష్టికి తీసుకురావాలని వారి కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ,పిఏసిఎస్ సిబ్బంది ,డైరెక్టర్‌లతోపాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సైదులు, మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న యాదవ్,నడింపల్లి యాదగిరి, దోటి నారాయణ, రఫిక్, మల్లయ్య దేవలోకం,పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలి

డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి 30 (ప్రభాతవార్త)

నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రకానికి రూ. 2300 లతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ, సిసి యాదగిరి, శ్రీనిధి ఇన్‌చార్జి జమున, సొసైటీ డైరెక్టర్ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, నాగయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, శంకర్, అంజయ్య, సాయిలు, భిక్షం, నర్సింహారెడ్డి, నరేష్, వెంకన్న, లక్ష్మమ్మ, మహేష్, రమేష్, మహిళ సంఘం సభ్యులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కందికంటి అంజయ్య దశదినకర్మలో పాల్గొన్న దైద రవిందర్

నకిరేకల్ 30 (ప్రభాతవార్త)

నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో జాతీయ ఎంఈఎఫ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కీ.శే.కందికంటి అంజయ్య సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవిందర్, నకిరేకల్ ప్రముఖులు ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కందికంటి అంజయ్యకు నివాళులర్పించిన గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ 30 (ప్రభాతవార్త)

నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో జాతీయ ఎమ్మార్పీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు కీ.శే.కందికంటి అంజయ్య సంతాప సభ (దశదినకర్మ)లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం సంతాప సభలో పాల్గొని వారు చేసిన ఉద్యమ సేవలను స్మరించుకొని కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పేదలకు వరం

## 25వ వార్డు ఇంచార్జి జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పేదలకు వరంలాంటివని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు. బుధవారంమిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులనుపట్టణంలోని 25వ వార్డుకు చెందిన బైరో శ్రీనివాస్‌చారికు రూ.52వేలు,సిహెచ్ మల్లారెడ్డికి రూ.35వేల చెక్కులను పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, జానకిరామ్‌రెడ్డితో కలిసి



అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శ్రద్ధగా నిర్వహించాలి

## - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండలస్థాయి గ్రామపంచాయితీల కార్యదర్శుల సమావేశంలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శ్రద్ధగా నిర్వహించాలని కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సందర్భంగా ప్రజల సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి రాజకీయ కుల వివరాలను ఇంటింటా సేకరించాలని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి నవంబర్ 1న స్థానిక శ్రీకస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో అన్ని ప్రభుత్వ శాఖలతో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అన్ని గ్రామాల నుంచి అన్ని ప్రభు త్వ



శాఖల సిబ్బంది పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయకుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేతను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్‌ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయనను పరామర్శించి రూ.55 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరించామని తెలిపారు. శ్రీనివాస్‌ను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మన్నెం శ్రీనివాసరెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, కెవిఎన్.రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, బాణోతు జగన్‌నాయక్, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, వేముల రంగా చారి, కోటానాయక్, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి సర్వేలో పాల్గొనే సూపర్వైజర్లకు శిక్షణ

## -సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేకు సంబంధించి గ్రామస్థాయి సర్వే చేయబోతున్న ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ.. సర్వే రెండు దశలలో నిర్వహణ జరుగుతుందని మొదటి దశలో హౌసు లిస్టు కుటుంబాలను గుర్తించడం ఇంటింటికి స్టిక్కర్లను వేయడం తదుపరి కుటుంబ సర్వే ఇంటి కుటుంబ సభ్యుల వ్యక్తిగత విద్య, ఉపాధి, రాజకీయ, సామాజిక అంశాలు, కుటుంబ అంశాలు సేకరించి సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతతో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎం పీవో, ఎంపీఎస్ఓ ఇన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.






## అలేరు ప్రధాత బీర్లకు కృతజ్ఞతలు

రాజాపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న ఆలేరు అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ స్వాగతం పలకనున్నట్లు రాజాపేట మండల కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ తెలిపారు. బుధవారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లండన్‌లో ఎన్నారైలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధికి, ఆలేరు అభివృద్ధికి సహకరించాలని, ప్రజల ప్రభుత్వం అయిన రేవంత్‌రెడ్డి పాలనకు తమ వంతు సహాయ సహకారాలు సూచనలు అందించాలని ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయిలో కోరిన ఏకైక వ్యక్తి బీర్ల ఐలయ్య అని ఆయన అన్నారు.

## శ్రీరామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి రుద్రాభిషేకం

రాజాపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం రాత్రి పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. త్రయోదశి మాస శివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకలు, పంచామృతాభిషేకములు, పలరసాభిషేకములు, విశేష అభిషేకములు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. భక్త మహాశయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి అభిషేకములలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత ఆడెపు జయమ్మ అందజేశారు. రంగ నర్సింలు లక్ష్మి, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, చామకూర భద్రయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి గర్జనను విజయవంతం చేయాలి

### పోగుల సైదులుగౌడ్

మిర్యాలగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త

నవంబర్ 3న మిర్యాలగూడలో జరగనున్న బిసి గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ బిసిల హక్కులకై రిజర్వేషన్ల సాధనకై రాజ్యాధికారి సాధించాలని ఎన్నో ఏళ్ల నుండి బిసి నాయకులు ఉద్యమం చేస్తున్నప్పటికి సాధించలేకపోవడం బాధకరమన్నారు. ఈ సమావేశానికి బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న,నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు, మేకలపోతుల నరేందర్‌గౌడ్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సరికొండ రామకృష్ణరాజు,కర్నాటి శివరామకృష్ణ, గుణగంటి వెంకన్నగౌడ్, కోల సైదులుముదిరాజ్, సర్నాల వెంకన్నయాదవ్, శ్రీరాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ అగ్రిమెంట్ ఇవ్వాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు

ప్రభాతవార్త, సూర్యాపేట :

జిల్లాలోని రైస్ మిల్లర్ల యజమానులు త్వరగా ప్రభుత్వంతో బ్యాంక్ అగ్రిమెంటు చేసుకోవాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు అన్నారు. ఈ రోజు కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలోని రైస్ మిల్లర్ల యజమానులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా విడుదల చేసిన జి.ఓ.నెం. 21.27 ప్రకారం ఏలాంటి డిఫాల్ట్ లేనిరైస్ మిల్లర్లు 10% బ్యాంక్ గ్యారంటీ లేదా 25% సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని సంబందిత సివిల్ సప్లయ్ మేనేజర్ దగ్గర అగ్రిమెంట్ సంబంధిచి పేపర్లు పున్నవని. వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఇంకా రైస్ మిల్లర్లకు ఎటువంటి బ్యాంక్‌కు సంబందించిన సమస్యలు, సందేహాలు ఉంటే లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించాలి అని మరియు సంబంధిత రైస్ మిల్లుల యజమానులు ప్రస్తుతం వరి కోతలు చురుకుగా



సాగుతున్నందు వలన ప్రతి రోజు మిల్లులకు వచ్చే వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లు దిగుమతి చేసుకొని నిల్వ చేసుకోవాలని అదనపుకలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్టెర్ పి. రాబాబు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి. రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, యస్.బి.ఐ. రీజనల్ మేనేజర్, జిల్లాలోని రైస్ మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

### తలేసేమియా వ్యాధితో బాధపడుతున్న బాబుకు పోశం నర్సిరెడ్డి రూ.3 లక్షలు విరాళం

మేళ్లచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో నిరుపేద కుటుంబానికి చెందిన పత్తి పాటి పుల్లారావు మాధవిలకు చెం దిన కుమారుడు 3 సంవత్సరాల వయసు గల ఈశ్వర ప్రసాద్ తలేసేమియా వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడు. ఈ వ్యాధి పూర్తిగా తగ్గేందుకు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మేళ్లచెరువు గ్రామానికి చెందిన రాష్ట్ర స్థాయి పారిశ్రామికవేత్త పోశం నర్సిరెడ్డి జానకి దంపతులు బుధవారం రూ.3 లక్షల విరాళం ఇచ్చి ఈశ్వర ప్రసాద్ తల్లి దం డ్రుల పేరుతో బ్యాంకులో జమ చేశారు. రూ.3 లక్షలు విరాళం ఇచ్చిన నర్సిరెడ్డి జానకి దంపతులను గ్రామప్రజలంతా అభినందించారు.

# పెండింగ్ కేసులను ప్రణాళికా బద్దంగా పరిష్కరించాలి

### సిబ్బంది ఒత్తిడి లేకుండా పనిచేయాలి

### ప్రశంసా పత్రాలు పంపిణీఎస్పీసన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట :

బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులు విధులు నిర్వహణలో వత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వత్తిడి అధిగమించడానికి కొంత సమయం యోగా, మెడిటేషన్ చేయాలి అని సూచించారు. సిబ్బంది పని వత్తిడినుండి ఉపశమనం పొందడం కోసం ఈ సమీక్షలో భాగంగా ఆర్ట్ఆఫ్ లివింగ్ మెడిటేషన్ సంస్థకు చెందిన మెడిటేషన్ మాస్టర్ శ్రీనివాసరాజుచే సిబ్బంది వత్తిడిని అధిగమించడం పై శిక్షణ నిర్వహించారు. విధులు నిర్వహణతో పాటుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు పెండింగ్‌లేకుండా చూడాలి. నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపినారు. క్షేత్రస్థాయి పోలీసు విధులపై ఇన్స్‌పెక్టర్స్, డియస్‌పిలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు తెలపవద్దు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి. సైబర్ నేరాలపై ప్రణాళికతో పనిచేయాలి. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు. వాహనాలు కండిషన్‌లో ఉండాలని తెలిపారు. పోలీసు అమరవీరుల స్మారక కారక్యక్రమాలతో భాగంగా జిల్లా కేంద్రంలో



నిర్వహించిన పోలీసు స్మారక 2కె రన్‌లో పాల్గొని రన్‌లో ప్రతిభ చూపిన యువకులకు ఎస్పీ గారు ప్రశంసా పత్రాలు అందించారు. మొదటి స్థానం జి. నవీన్, ప్రతిభ జూనియర్ కాలేజ్, 2వ స్థాన తరుణ్ ప్రతిభ జూనియర్ కాలేజ్, 3వ స్థానం సతీష్ ఎఆర్ హెడ్ కానిస్టేబుల్‌లకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. జిల్లా పోలీస్ శాఖ తరుపున ప్రజలందరికీ ఎస్పి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అందరూ కలిసిమెలిసి ఉత్సవాలని సంతోషంగా జరుపుకోవాలని. టపాసులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలను గమనించాలి అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని. దీపావళి క్రాకర్స్ అమ్మే దుకాణదారుడు ముందస్తుగా అధికారుల అనుమతి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్దన్‌రెడ్డి, డియస్‌పి శ్రీధర్ రెడ్డి, డిసిఆర్‌బి డియస్‌పి మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డియస్‌పి శ్రీనివాసరావు, ఎఆర్ డియస్‌పి నరసింహా చారి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, యస్ఐలు ఉన్నారు.

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పర్స రాంబాబు

ప్రభాతవార్త, సూర్యాపేట :



రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్లను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న బీఎస్‌లతా జగిత్యాల జిల్లాకు బదిలీ చేయగా, సూర్యాపేటకు అదనపు కలెక్టర్‌గా వచ్చిన పి. రాంబాబు బుధవారం బాధ్యతలను చేపట్టారు. అదనపు కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అదనపు కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పి. రాబాబుకు జెడ్పి సీఈఓ వి. అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, కలెక్టర్ కార్యాలయం పాలనాధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

### అంకితభావంతో పని చేసిన ప్రతి ఉద్యోగికి ప్రజల మన్ననలు

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త

అంకితభావంతో పని చేసిన ప్రజల మన్ననలు పొందుతారని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరితలు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వర్కింగ్‌ఇన్స్పెక్టర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన వీరారెడ్డికి నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం సమాజసేవలో భాగస్వాములు కావాలని కోరారు. వీరారెడ్డి గత 14 సంవత్సరాలుగా నేరేడుచర్ల గ్రామపంచాయితీ, మున్సిపాల్టీ క్రమశిక్షణతోవిధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన మున్సిపాల్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం వీరారెడ్డిని పలువురు సిబ్బ ంది, ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోకెరెడ్డి, కౌన్సిలర్లు రణంగ నాగయ్య, బాణోతు లలి త, మేమూరి నాగవేణి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, వార్డు అధికారులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట :



ఈ దీపావళి పండుగ చీకట్లను తొలగించి మీ జీవితంలో కొత్త ఆశలు నింపి మీకు అంత్యంత సంతోషాలు మరియు శ్రేయస్సు ను అందించాలని కోరుతూ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపిన తేజస్ నందలాల్ పవర్. అలాగే దీపావళి పండుగ రోజున పిల్లలను జాగ్రత్తగా గమనించాలని ఎక్కువ శబ్దాలు వెలుపరిచే టపాసులను కాల్చవద్దని అందరూ పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ కోరారు.

### ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట :



వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరజిల్లాలని ఆకాంక్షించారు.

### జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింపజేయాలి

### ...బిసి ఐక్యవేదిక

త్రిపురారం,30అక్టోబర్,ప్రభాతవార్త:

జనాభాలో సగం వాటా కలిగిన బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించడాలని మండల బిసి ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.వచ్చే నెల 3న మిర్యాలగూడలో నిర్వహించన్ను బిసి గర్జనను విజయవంతంచేయాలని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో నాయకులు పులిజాల విష్ణుకుమార్, ధూళిపాల రామచంద్రయ్య,జంగిలి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్య ఉద్యోగ రాజకీయ రంగాలతోపాటు సామాజికంగా బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందని , ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కొరకు ప్రతిపాదించిన జివో నెంబర్ 29తో బిసిలకు ఉన్నత ఉద్యోగాలు రాకుండా ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు.వీటిని నిరసినూనత ఓట్లు మావి, సీట్లు మీవా అనే విధానాన్ని ఎండగడుతూ బిసిలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య ,కరుణాకర్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ మెడలు వంచి కరెంటు చార్జీల పెంపు విరమింపచేస్తాం



రాజాపేట, అక్టోబర్ 30 (ప్రభాతవార్త): రాష్ట్రంలోని పేదల సామాన్య ప్రజలపై కరెంటు చార్జీల పేరుతో ఆర్థిక భారం మోపే కుట్రలు పన్నిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసి మెడలు వంచే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకే దక్కిందని రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ జరిపిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం ప్రజల గురించి ఆలోచిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై ఆర్థిక భారం మోపే విధానాలను తీసుకొనస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుతంత్రాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం నిరంతరం పాటుపడుతూనే ఉంటామని తిరుమలేష్ స్పష్టం చేశారు. కరెంటు చార్జీల పెంపుతో ప్రజలపై అదనపు భారం పడనుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని రేవంత్‌రెడ్డి వచ్చే నాలుగేళ్లలో చేపట్టే ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా ఓటరు దేవుళ్ల మరింత బలాలన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల మహిళా శాఖ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెదిద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోగ హరినాథ్, నరేందర్, సోమలింగం, కృష్ణ, నర్సింలు, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాములు, దేవ్‌ల నాయక్, లక్ష్మణ్, వెంకటేష్, సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



ఆలేరు (ప్రభాతవార్త): విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ హై స్కూల్ ఆవరణంలో దినచర్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతరాములు జ్ఞాపకార్థంతో నిర్వహించిన జిల్లా స్థాయిలో కబడ్డీ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేహదారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దినచర్య సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా ఏసీపీ రమేష్ కుమార్, సిఐ కొండల్ రావు, ఎస్ఐ రజనికర్, హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, జోసఫ్ భాస్కర్‌పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మి పార్థివ దేహం మెడికల్ కళాశాలకు అప్పగింత

### -ప్రభుత్వ మెడికల్ కాలేజీ జనగామకి పార్థివ దేహం వైద్య విద్య నిమిత్తం అప్పగింత



ఆలేరు (ప్రభాతవార్త): ఆలేరు మండలం శారాజీపేట గ్రామ నివాసి మంత్రి లక్ష్మి( వయస్సు 90, భరతన స్వాతంత్ర్య సమరయోధులు కిష్టయ్య) అనారోగ్యంతో మరణించారు. సమాజ హితం కోరి, కుటుంబ సభ్యులు కుమారుడు మంత్రి దేవేందర్, కూతుర్లు ముగ్గురు, మనుమలు, మనవరాలు, వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించుటకు ముందుకు రాగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్, వరంగల్ ప్రత్యేక అంబులెన్స్‌లో పార్థివ దేహాన్ని, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ జనగామ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావుకి, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మానస, డాక్టర్ జితేంద్ర అనాటమీ సిబ్బందిలకు అప్పగించారు. ఈ పార్థివ దేహంతో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారు. శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుంది. పార్థివ దేహం కాలుస్తే బూడిదవుతుంది, పాతి పెడితే మట్టి అవుతుంది అంటారు కాళోజీ గారు. కాబట్టి మరణానంతరం మనందరం సామాజిక బాధ్యతగా భావించి, మరణానంతరం శరీర దానం చేసి జీవితాలను ధన్యం చేసుకుందాం అని ప్రిన్సిపల్ అన్నారు. నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమంత్రులు, ఖుర్షీద్ పాషా, ప్రేమ సేవా సదనం వ్యవస్థాపకులు, ఆకవరం మోహన్ రావు, రామన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

### -అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో

మోటకొండూర్ (ప్రభాతవార్త): మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యులు సిరబోయిన వెంకట మల్లేష్ యాదవ్ తండ్రి సిరబోయిన యాదయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం మృతుడి కుటుంబాన్ని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పరామర్శించి 50 కేజీల బియ్యంతో పాటు పలువురు సేవా సమితి సభ్యుల సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథరాజు ఆధ్వర్యంలో, అయ్యప్ప సేవా సమితి సభ్యులు అందజేశారు.



## సర్వేపై అవగాహన

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త): సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీడీవో రాములు నాయక్, స్పెషల్ ఆఫీసర్ రాజారాం, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం సిబనంది పాల్గొన్నారు.




యాద్రాద్రి భువనగిరి వార్త

## ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



రాజాపేట, అక్టోబర్ 30 (ప్రభాతవార్త): ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తరవాత మొట్టమొదటిసారిగా బుధవారం రాజాపేట మండల కేంద్రానికి వచ్చిన అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి దంపతులకు కాంగ్రెస్ పార్టీ రాజాపేట టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, డైరెక్టర్లు సిల్వర్ బాల్‌రాజ్‌గౌడ్,విట్టల్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, పెంటయ్య, రాంజీ నాయక్, సత్యనారాయణ, నరేష్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో పశువులకు ఉచిత టీకాలు




రాజాపేట, అక్టోబర్ 30 (ప్రభాతవార్త): పశు సంవర్ధక శాఖ, రాజాపేట మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం రాజాపేట గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించి పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం.చంద్రారెడ్డి, జి.అశోక్, యస్. కిషన్, శ్రీకాంత్,రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సందిళ భాస్కర్, ఎర్రగోకుల జస్వంత్, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి

### -ఈత సరదా ఇద్దరిని మింగంది

మోటకొండూర్ (ప్రభాతవార్త): మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు గ్రామపంచాయతీ పరిధిలోని అబిద్‌నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రామంతాపూర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న 12 మంది యువకులు అబిద్‌నగర్‌లో ఉండే యగమాటి రాహుల్ ఇంటికి వచ్చి సరదా కోసం పక్కనే ఉన్న బసవరాజు కుంటలో ఈత కొడుతూ ఇద్దరు విద్యార్థులు శశివరుణ్, చరణ్ గౌడ్‌లు నీటిలో మునిగి మృత్యువాత పడ్డారు. విషయం తెలిసి మృతుల కుటుంబాలలో అబిద్ నగర్, అమ్మనబోలులో విషాదం చోటు చేసుకుంది. సరదా కోసం ఊరికి వెళ్లిన విద్యార్థులు పక్కనే చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి చెందడంతో తోటి విద్యార్థుల వ్యథ వర్ణనాతీతం. శవాలను వెలికి తీసి పంచనామా చేసి కేసు నమోదు చేసుకొని పోస్టు మార్టమ్ కోసం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు మోటకొండూర్ ఎస్ఐ పాండు తెలిపారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

మేళ్లచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, హోమములు, పంచామృత అభిషేకములు, గణపతిస్వామివారి ఆరాధన, పుణ్యహవచనం, స్వామివారిని, అమ్మవారిని పట్టు వస్త్రాలతో, పలు రకాల పుష్పములతో అలంకరణ, మాంగల్యధారణ, జిలకర బెల్లం, తలంబ్రాలు, హారతులు,అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక



శివవిష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేం చేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, హోమవ యలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృ ష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, రు ద్రపాక రాజేంద్రకుమార్, గూడూరు హరిచందన్‌తోపా టు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలగడం లేదంటూ ఎంపిడివోకు ఫిర్యాదు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ మాచారం గ్రామపరిధిలో అన్ని వీధిలైట్లు వెలగక రాత్రివేళ చీకటిలో ఇబ్బందులు పడుతున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మద్దుల పరుశురాం, బిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి యరగాని గురుస్వామిలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను తెలియజేస్తూ హుజూర్‌నగర్ ఎంపిడివో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందించి వారు మాట్లాడుతూ గ్రామంలో రాత్రి పూట వీధుల్లో ఎటు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. వీధి దీపాలు వెలగక చీకటి వల్ల చిన్న చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామంలో వీధి కుక్కల బెడద పెరిగిపోయిందన్నారు. గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించకపోవడంతో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదన్నారు. గ్రామ



పంచాయితీ ట్రాక్టర్ చెడిపోయినా బాగు చేయడం లేదని దీనివల్ల చెత్త సేకరణ జరగక గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థి తులు ఏర్పడాయన్నారు. రెండు నెలల క్రితం మండలంలో విష జ్వరాలు సోకి ప్రజలు ఇబ్బంది పడ్డారని, పారిశుద్ధ్యం లోపిస్తే మళ్లీ అంటువ్యాధులు ప్రబలుతా యని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## హోరా హోరీగా పాఠశాల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఆవరణలో బుధవారం నిర్వహించిన 68వ జాతీయ పాఠశాల అండర్ 14, 17 కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రత్యేక ప్రతిభ ప్రదర్శించారు. ఈ కబడ్డీ క్రీడల్లో భాగంగా అండర్ 14 బాలుర విభాగంలో మొదటి బహుమతిని హుజూర్‌నగర్ జట్టు, ద్వితీయ బహుమతిని తుంగతుర్తి జట్టు కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి కోదాడ, ద్వితీయ బహుమతి, సూర్యాపేట జట్లు పొందాయన్నారు. అలాగే అండర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి సూర్యాపేట, రెండవ బహుమతి హుజూర్‌నగర్ జట్టు కైవసం చేసుకుందన్నారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి హుజూర్‌నగర్, ద్వితీయ బహుమతి



సూర్యాపేట జట్టు గెలుచుకోగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ దేవిశెట్టి రవి, మైసయ్య,జనార్ధన్‌రెడ్డి, సునీల్, బసవయ్య, ఉస్మాన్, ప్రదీప్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెటాలియన్ పోలీసుల సమస్యలను పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త



బెటాలియన్ పోలీసుల సమస్యలను పరిష్కరించి సస్పెండ్ చేసిన వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెటాలియన్ పోలీసులను 10 మందికిపైగా డిస్మిస్ చేశారని, మరో 37 మందిని సస్పెండ్ చేయడం సరికాదన్నారు. వారికి వారాంతపు సెలవు లేకపోవడం, వారితో చేయించరాని పనులు చేయించడంతో మనస్థాపానికి గురై వారి కుటుంబ సభ్యులు రోడ్డు ఎక్కి ధర్నా చేస్తే వీరిపై చర్యలు తీసుకోవడం సరైన చర్య కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను గమనించి జాగ్రత్తగా నడుచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుచిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఆర్ స్కూల్‌లో దీపావళి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎండిఆర్ హైస్కూల్‌లో దీపావళి పండుగ సందర్భంగా పండుగ వేడుకలు బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరకాసురుని వధ కార్యక్రమం చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.భూపాల్‌రెడ్డి, ఏవో నర్సిరెడ్డిలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి టపాసులు అందించి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిప్సి అనాథాశ్రమం విద్యార్థులకు రూ.10 వేల ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన దామెర అనంతలక్ష్మి, అనిల్‌కుమార్‌ల కుమార్తె ఎన్ఆర్ఐ పొలిశెట్టి అనూష తన జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని జిప్సి అనాథాశ్రమం విద్యార్థులకు ఆర్థిక సహాయం ఆమె తల్లి అనంతలక్ష్మి ద్వారా బుధవారం అందించారు. ఈ సందర్భంగా దామెర అనంతలక్ష్మి రూ.10 వేల విలువ గల 20 కేజీల బియ్యం, కిరాణ సరుకులు, స్వీట్లు, దీపావళి టపాసులు అనాథ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్య క్రమంలో వసతిగృహం ఇంఛార్జ్ ధన్‌పాల్, చిన్ని, డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరామాపురంలో పౌర హక్కుల అవగాహన సదస్సు

మేళ్లచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వివక్షత లేని సమాజం గురించి, పౌర హక్కుల సంబంధాలు, చట్టాలు, రక్షణ గురించి వివరించారు. మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ మోసిన్‌బాబా,ఇంచార్జ్ కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో దళిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



# పద్మమోహన అవార్డు అందుకున్న పల్లె సింగర్ కొండేటి భిక్షవమ్మా

*మాడుగులపల్లి 30 ప్రభాతవార్త*

మాడ్గులపల్లి మండలం కేశవపురం గ్రామానికి చెందిన కొండేటి భిక్షవమ్మా భర్త శంకర్ గత పది సంవత్సరాల నుండి కోలాటం మాస్టర్‌గా భజన మాస్టర్‌గా ఎంతోమందికి గ్రామంలో కోలాటం నేర్పించి సాధారణ సింగర్‌గా ఉండేది కానీ పల్లెటూరిలో పుట్టిన భిక్షవమ్మా గాత్రంతో ఎంతోమంది మనసులు గెలుచుకుంది. సాధారణ సింగర్‌గా ఉన్న భిక్షవమ్మాకు తన స్వరం పాటలు వినిపించడం ద్వారా మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ ఇచ్చిన అవకాశంతో లేగరా సాంబయ్య పాట ద్వారా తన పాటల ప్రస్థానము ప్రారంభించారు. ఆ పాట పెద్ద ఆదరణ రావడంతో తక్కువ సమయంలోనే సింగర్ మంగ్లీతో కలిసి పాడే అవకాశం వచ్చింది. అప్పుడు సింగర్ మంగ్లీతో కలిసి బోనాల సందర్భంగా రావుతల్లి రావుతల్లి ముత్యాలమ్మ అనే పాట పాడి గొప్ప పేరు రావడంతో అదే పాటకు గాను పద్మమోహన బుల్లితెర అవార్డులో




భాగంగా 2024 సంవత్సరానికి గాను బెస్ట్ సింగర్ అవార్డును అందుకున్నారు. పల్లె సింగర్ కొండేటి భిక్షవమ్మా మాట్లాడుతూ పాటలు పాడడానికి అవకాశం ఇచ్చి నన్ను అన్ని రకాలుగా ప్రోత్సాహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# నాగార్జునసాగర్ బిసి విద్యార్థుల సొసైటీ గేమ్స్‌లో విజయకేతనం

*నాగార్జునసాగర్ 30 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ ఆటల పోటీలలో విజయ బావుట ఎగురవేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక వికాసానికి శరీర ధారుఢ్యానికి ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం వారికి మెడల్స్‌ను మెమొంటోలను అందజేశారు. ఈ నెల 27వ తేది నుండి 29 వరకు అనంతారంలో జరిగిన సొసైటీ ఆటల పోటీలలో వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు ఇలా ఉన్నాయి. 19 సంవత్సరాల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రేమ్‌కుమార్ మొదటి బహుమతి సాధించగా 800 మీటర్ల 1500 మీటర్ల విభాగంలో జె.సాయి ద్వితీయ బహుమతి 3కె విభాగంలో నందకిషోర్ ప్రథమ బహుమతి సాధించారు. హై జంప్‌లో శ్రీకాంత్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో షాట్ ఫుట్‌లో భరత్ రెండవ బహుమతి, చెస్ ఆటలో సిద్ధు మొదటి



బహుమతి, మార్చ్ ఫాస్ట్‌లో మొదటి బహుమతి సాధించారు. 14 సంవత్సరాల విద్యార్థుల ఆటల పోటీలో 100, 200 మీటర్లలో చరణ్ ద్వితీయ బహుమతి, 600 మీటర్ల పరుగు పందెంలో చరణ్ మొదటి బహుమతి సాధించాడు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల పిడి జ్యోతి, పిఈటి నరసింహ, ఎస్కార్ట్ టీచర్లు శ్రీనివాస్, సైదులు, టీచర్లు పాల్గొన్నారు.

## అమ్మ యాది సేవలు అభినందనీయం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

గుండాల మండలం బ్రాహ్మణ పెల్లికి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు పెండెం సత్యనారాయణ స్థాపించిన అమ్మయాది పెండెం ఫౌండేషన్ 13 ఏళ్లుగా గ్రామీణ ప్రాంత కవులకు, కళాకారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగిన రీతిన గుర్తింపు కలించడం అభినందనీయమని మోత్కూర్ ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కవి దేవినేని అరవిందరాయుడు, కవి గుమ్మిడేల్లి వెంకన్నలు అన్నారు. బుధవారం మోత్కూర్ ఉన్నత పాఠశాలలో అమ్మయాది ఫౌండేషన్ 13వ వార్షికోత్సవ ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవంబర్ 3న గుండాల మండలం బ్రాహ్మణపెల్లిలో అమ్మయాది పెండెం ఫౌండేషన్ 13వ వార్షికోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మోత్కూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డికి




ప్రత్యేక అవార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా భారతి కోశాధికారి జి.వెంకటేశ్వర్లు, ప్రతినిధులు టి.ఉప్పలయ్య, సురోజు భాస్కరాచారి, ఇండ్ల రాంప్రసాద్, బి.హనుమంతు, అశోక్, ఏ.వెంకటచారి, ఎస్.మనోహర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూర్ యూనిట్ కోశాధికారి ఆకవరం వల్లభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన, సదస్సు శిక్షణ కార్యక్రమం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మోత్కూర్ మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, ఎండీ.నిరంజన్, ఎంపీ డీవో జి.కృష్ణ, ఎంఎస్ఓ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### -మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 270 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ గవ్వల గంగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాలమిత్రలు వంగూరి గోవిందు, కృష్ణ, నరేష్, శేఖర్, శ్రీను రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేపై అవగాహన సదస్సు

*వలిగొండ ప్రభాతవార్త:*

ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఇంటింటి కుటుంబ సర్వేపై స్థానిక రైతు వేదికలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొని అధికారులతో మాట్లాడుతూ.. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పతకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయకుల అంశాలపై సర్వేపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. నవంబర్‌లో జరిగే సర్వేకు అధికారులు సిద్ధంగా ఉండాలని, అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాధరావు, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంఆర్ఓ శ్రీనివాస్, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి, మనోమర్, ఎంపీఓ కేదారెశ్వర్, ఈశ్వర్, భాస్కర్, వినోద్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







## కుల సమగ్ర ఇంటింటి సర్వేపై సమావేశం

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*




సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎంపిడిఓ కార్యాలయంలో తహసీల్దార్ హరిప్రసాద్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమగ్ర సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని చెప్పారు. అలాగే సమావేశంలో సర్వేపై మాస్టర్ ట్రైనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లాజర్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, ఎంపిఓ భీమ్‌సింగ్, ఎంపిఎస్ఓ, మాస్టర్ ట్రైనర్స్, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## రెండు రోజులు మార్కెట్‌కు సెలవు

*తిరుమలగిరి 30 ప్రభాతవార్త*




దీపావళి పండుగ 31, నవంబర్ 1 అమావాస్య ఉన్నందున రెండు రోజులు మార్కెట్‌కు సెలవు ఉంటుందని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌కు సెలవులు ఉన్న రెండు రోజులలో మార్కెట్ గేటు తీయబడదని తెలిపారు. రైతు సోదరులు గమనించి మార్కెట్‌కు ఏలాంటి సరుకులు తీసుకరావద్దన్నారు. తిరిగి నవంబర్ 2న శనివారం రోజు ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డులోకి సరుకులను అనుమతించి క్రయ విక్రయాలు జరుపుతామని చెప్పారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

*నాగారం 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్వేలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల గణన అంశాలను తప్పక నమోదు చేయాలని సూచించారు. సర్వేను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ మారయ్య, వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఎంపి ఎస్ఓ రమేష్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సిందే

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :* రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరిధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వరిధాన్యం కొనుగోలుపై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు ఖచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందన్నారు. జీవో 27 ప్రకారం పదిశాతం బ్యాంకు గ్యారంటీ, లేదంటే



సెక్యూరిటీ డిపాజిట్‌ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. పదిరోజుల్లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను రైస్‌మిల్లర్లు సమర్పించాలన్నారు. ప్రభుత్వం మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలను కూడా ఇస్తుందన్నారు. దొడ్డురకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.30, అలాగే సన్నరకానికి రూ.40 చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరూ వరిధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, రైస్‌మిల్లుల యాజమాన్యం పాల్గొన్నారు.

# ప్రధాన ప్రతిపక్షంగా విజయం సాధించాం

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపైన వేయాలనుకున్న రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ప్రభుత్వంపైన పోరాటం చేయటంలో ప్రధాన ప్రతిపక్షంగా విజయం సాధించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, పట్టణశాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల కార్యదర్శి అబ్బు సాయిలు, కొరటికల్ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

*పాలకుర్తి, అక్టోబరు 30 ప్రభాతవార్త :* గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పాలకుర్తి మండలకేంద్రంలో ఈనెల 29న సాయంత్రం కస్తూర్బా స్కూల్‌వద్ద పాలకుర్తి పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీలో భాగంగా పాలకుర్తి నుంచి టీఎస్ 08 ఎఫ్‌క్యూ 6080 నంబరుగల అపాచీ బైక్‌పై ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పైడా సురేష్ (30) అనుమానాస్పదంగా వచ్చి వాహనాలు తనిఖీచేస్తుండడంవల్ల పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అతడివద్ద 22కేజీల గంజాయి లభించగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. విచారణలో మద్యం, గంజాయితాగడం అలవాటు ఉన్న సురేష్ డబ్బులు సంపాదించాలనే ఆశతో భద్రాచలంకు చెందిన సోడా రవి వద్ద గతనెలలో గంజాయి కొని అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకున్నారని, మరల రెండురోజుల క్రితం భద్రాచలం వెళ్లి పదిప్యాకెట్లు గల సుమారు 22కేజీలు కొని ఒక సంచిలో హైదరాబాద్‌కు తీసుకెళ్లి అమ్ముదామని పాలకుర్తి మీదుగా వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా అతడి నుంచి టీవీఎస్ అపాచీ బైక్‌తోపాటు సుమారు 5లక్షల 50వేల విలువగల 22కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అతడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినా వినియోగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి పట్టుకున్నందుకు గాను ఎస్ఐ డి.పవన్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబులన రాజకుమార్, శ్రావణ్; యాకయ్యలను డీసీపీ రాజమహేంద్రనాయక్ అభినందించారు.



# సైబర్ క్రైం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి**



*జనగామ టౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :* సైబర్ క్రైం బారిన పడకుండా జనగామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ సీఐ పి. దామోదర్‌రెడ్డి తెలియచేశారు. ఈసందర్భంగా సీఐ దామోదర్‌రెడ్డి జనగామ పట్టణ ప్రజలకు పలుసూచనలు, సలహాలు అందచేశారు. మీ ఫోన్‌కు ఏదైనా మెసేజ్ కానీ, ఫోన్‌కాల్ గానీ వస్తే దానిని స్పందించే ముందు ఆ సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలన్నారు. అనుమానాస్పద లింక్‌లను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దన్నారు. నగదులావాదేవీలను బ్యాంకుల ద్వారానే నిర్ధారించుకోవాలని, అనుమానాస్పద కాల్‌లను, నంబర్లపై రిపోర్టు చేయాలని తెలిపారు. అధిక రాబడి పథకాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, కేవైసీని వ్యక్తిగతంగా అప్‌డేట్ చేయాలని సూచించారు. అలాగే వ్యక్తిగత బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. వాట్సప్ ద్వారా మీకు తెలియని వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అని మాట్లాడితే వాడు సైబర్ నేరగాడే, కంగారు పడవద్దన్నారు. తెలియని వెబ్‌సైట్‌లో డబ్బులు ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారని, అలా చేయవద్దన్నారు. అదేవిధంగా పరిచయం లేని వ్యక్తి ఫోన్‌చేసి మీకు లాభం లేదా నష్టం ఉందని చెపితే సైబర్ క్రిమినల్‌గా గుర్తించి కాల్ కట్‌చేయాలన్నారు. ఏదైనా సైబర్‌క్రైంకు సంబంధించిన ఫిర్యాదును 1930కు కాల్ చేయాలన్నారు. అత్యవసర సమయాలలో మాత్రం డయల్ 100ను ఉపయోగించుకోవాలన్నారు. డబ్బులు ఊరికే రావని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని మోసపూరిత మాటలు, మెసేజ్‌లకు ఆశపడి సైబర్ వలలో చిక్కుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు.

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ డిఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేపై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు సమగ్ర సర్వేను నిర్వహించి డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరు అంశాలను పూర్తి వివరాలను సేకరించి నివేదికను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, టిఓటి రాజు, ఏవో శ్రీ ఉమా, ఏఈ రమాపతి, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ కారోబార్లు, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :* జనగామ మండలం పెంబర్తి, లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని, ఏ కేంద్రంలోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకు తెలిపారు. తేమశాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని, కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. అన్నికేంద్రాలలో మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే స్పందించి తగు టాబ్లెట్ ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకవస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన ధాన్యం వివరాలను, కొనుగోలు చెల్లింపులకు గన్నిసంచులకు సంబంధించిన వివరాలను, రిజిస్టర్‌లను ఆన్‌లైన్ ప్రక్రియను ఈసందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సివిల్‌సప్లయ్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



# గౌతమ్ మోడల్‌స్కూల్ దీపావళి సంబరాలు

*జనగామ టౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త :* జనగామ పట్టణంలోని గౌతమ్ మోడల్‌స్కూల్‌లో బుధవారం దీపావళి సంబరాలను పాఠశాల డైరెక్టర్ మోతెసురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సంబరాలలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, ఆర్డీవో కె.గోపిరామ్, జనగామ మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈసంబరాలలో పాల్గొన్న విద్యార్థులకు తల్లిదండ్రులకు అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు.

**- సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్‌స్కూల్‌లో మున్సిపల్ పరిధిలో చేపట్టబోయే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదుపై ఏర్పాటు చేసిన మండలస్థాయి ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్యుమరేటర్‌లు పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. జిల్లాకోడ్ 19, మున్సిపల్ కోడ్ 01లను తప్పక నమోదు చేయాలన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 30వార్డులలో ఏ ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టరాదన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తెలియనివ్వరాదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్‌రాములు, జిల్లా పరిశ్రమల అధికారి సతీష్, చేనేత జౌళిశాఖ అధికారి చౌడేశ్వరి, మండల మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) విషయంలో జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో 2024-25 ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు కష్టం మిల్లింగ్ రైస్ కేటాయింపు, అదనపు మిల్లింగ్ చార్జీలపై సమావేశం నిర్వహించారు. ఈ వానాకాలం ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇప్పటి వరకు కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)లో ఏలాంటి ఆరోపణలు లేని రైస్ మిల్లులకు 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్ కేటాయించడం జరుగుతుందని ఒకవేళ ఎవరైన మిల్లర్లు బకాయిలు ఉండి తదుపరి వాటిని చెల్లించినట్లయితే 20 శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్‌ను కేటాయించడం జరుగుతుందని గతంలో సిఎంఆర్ ఇచ్చి 25 శాతం జరిమానాతో చెల్లించి ఉన్నట్లయితే అలాంటి రైస్ మిల్లులకు 25 శాతం బ్యాంకు గ్యారంటీతో సిఎంఆర్‌ను కేటాయించడం జరుగుతుందని డిఫాల్టర్లకు ఏలాంటి ధాన్యం సిఎంఆర్ కేటాయించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. సిఎంఆర్‌కే టైంలో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పద్ధతి ప్రకారం మిల్లర్ల పనితీరు ఆధారంగా సిఎంఆర్ కేటాయిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అందువల్ల మిల్లర్లు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని కేటాయించిన ప్రకారం ఎప్పటికప్పుడు సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. మిల్లర్ల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు మిల్లింగ్ చార్జీలను చెల్లించిందని ప్రస్తుతం రా రైస్‌కు క్వింటాల్‌కు 10 రూపాయలు, బాయిల్డ్ రైస్‌కు 20 రూపాయలు మిల్లింగ్ చార్జీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం చెల్లిస్తుండగా వీటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు ధాన్యానికి క్వింటాలుకు 30 రూపాయలు సన్న ధాన్యానికి క్వింటాలుకు 40 రూపాయలు చెల్లించనున్నట్లు వెల్లడించారు. బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన మిల్లర్లకు తక్షణమే ధాన్యం కేటాయించడం జరుగుతుందని ఈ విషయంలో మిల్లర్లు సహకరించాలని దీని వలన రైతులకు మేలు కలగడమే కాకుండా మిల్లర్లకు సైతం మేలు కలుగుతుందని అన్నారు. కాగా పలువురు మిల్లర్లు మాట్లాడుతూ గతంలో మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌ఫోర్ట్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరగా ఈ విషయాన్ని తక్షణమే రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2023-24 ఖరీఫ్, రబి సీజన్ సిఎంఆర్‌పై సమీక్షించారు. గత ఖరీఫ్ సిఎంఆర్ 99 శాతాన్ని రబి సిఎంఆర్ 75 శాతాన్ని పూర్తి చేయడం పట్ల ఆమె జిల్లా రైస్ మిల్లర్లను అభినందించారు. నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు ఇదే ఒరవడిని భవిష్యత్తులో సైతం కొనసాగించి రైతులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు, రైస్ మిల్లర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# చీకటిని పారద్రోలి వెలుగునిచ్చేదే దీపావళి

### - జాతీయస్థాయిలో దీపావళికి ప్రత్యేక స్థానం
### - నేటి నుండి దీపావళి పండుగ సందర్భంగా

నేరేడుచర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త

చీకటిని పారద్రోలి వెలుగునిచ్చేది దీపావళి పండుగ, దీపావళిని ఉత్సాహంగా పిల్ల పెద్ద అందరు జరుపుకుంటారు. దీపాలు వెలిగించి టపాసులు కాల్చి ఆనందంగాజరుపుకునే జాతీయ పండుగలలో దీపావళికి ప్రత్యేక స్థానం ఉంది. దీపావళిని కొన్ని ప్రాంతాల్లో దివ్వెల పండుగ అని, మరికొన్ని ప్రాంతాల్లో దివిట్ల పండుగ అని పిలుస్తారు. దీపం వెలిగించడం జ్ఞాన ప్రచోదనకు సంకేతం. మన చుట్టూ ఉన్న అజ్ఞానమనే చీకటిని పారద్రోలి విజ్ఞానం అనే కాంతిని ఆహ్వానించడమే దీపారాధనలోని అంతరార్థం. దీపం వెలుగులో కనిపించే మూడు రంగులు నీలం, పసుపు, తెలుపు వీటిలో త్రిజగన్మాతలైన మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి ప్రతిరూపాలుగా భావించి దీపారాధన చేయడం ద్వారా శక్తి త్రయాన్ని అర్చించినట్లవుతుందని, దీపారాధన మనిషిలో జ్ఞాన చైతన్యానికి ఉపకరిస్తుందని నమ్మకం, దీపావళి పండుగను దక్షిణ భారతదేశంలో నరకాసురవధకు చిహ్నంగా, ఉత్తర భారతదేశంలో రావణాసుర చిహ్నంగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో దీపావళి పండుగను 5 రోజులు జరుపుకుంటారు. 1వ రోజు దన త్రయోదశి లేదా యమత్రయోదశి, 2వ రోజు నరక చతుర్దశి, 3వ రోజు దీపావళి, 4వరోజు బలిపాడ్యమి, 5వ రోజు భ్రాత ద్వితీయ లేదా యమ ద్వితీయగా జరుపుకుంటారు. అమావాస్య చతుర్దశి రోజుల్లో ఈ పదాలను చేయడం వల్ల యమ బాధలు తొలగిపోతాయని కొంతమంది నమ్మకం. ఈ పండుగకు టపాసులు కాల్చడం ద్వారా వచ్చే పొగతో వర్షాల కారణంగా వచ్చే కీటకాలు నశిస్తాయని, టపాసుల ధ్వనితో భయపడి క్రూర జంతువులు ఇండ్ల నుంచి దూరం వెళతాయని నమ్మకం. దీపావళి నాడు సూర్యుడు ఉదయిస్తున్న సమయంలోనే స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి మామిడిపత్తి, జువ్వి నేరేడు బెరళ్లను నీటిలో వేసి స్నానం చేసే ఆచారం కొన్ని ప్రాంతాల్లో ఉంది. సాయంత్రం దీపారాధన చేయడం, కొన్నిచోట్ల ఆకుదిన్నెలో దీపాలు వెలిగించి నదిలో వదిలే ఆచారం కూడా ఉంది. దీపావళికి కూతుర్ని, అల్లుడిని తమ ఇండ్లకు పిలవడం, నూతన వ్యాపారాలు ప్రారంభించడం సాంప్రదాయంగా కొనసాగుతుంది.







# జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తీసుకురావాలి

### -తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో బుధవారం విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసులు పెడుతున్నారని, జర్నలిస్టుల భద్రతకై రక్షణ చట్టాన్ని అమలు చేస్తూ, హక్కులను కాపాడాలని, దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికి పోలీసు శాఖ తరఫున దీపావళి పండుగ శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో అష్టైశ్వరాలు, సుఖ సంతోషాలు, సరికొత్త వెలుగులతో ప్రకాశించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికి పోలీసు శాఖ తరపున దీపావళి పండుగ శుభాకాంక్షలు జిల్లా



ఎస్పీ తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు పండుగను సురక్షితంగా నిర్వహించుకోవాలని బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# టీచర్స్ ఎంఎల్సీబరిలో "బిసి" వాదం..!

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉపాధ్యాయులతో కలిసి బరికి యత్నం..!!
### చక్రం తిప్పనున్న తీన్మార్ మల్లన్న..?

ప్రభాతవార్త, నల్లగొండ :

వచ్చే మార్చి 2025లో జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలల్లో బరిలో బీసీ వాదం బలంగా వినిపిస్తుంది. ఉపాధ్యాయ ఓటర్లలో 90% వున్న ఎస్సీ, ఎస్టీ,బీసీలను కాదని ఇతర సామాజిక వర్గాలకు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించడంతో అత్యధికంగా ఉన్న ఆయా వర్గాల ఉపాధ్యాయుల్లో నిరసన గళం మొదలైంది. కనీసం మాతో చర్చించకుండానే ఏక పక్షంగా అగ్రవర్ణ అభ్యర్థులను ప్రకటించడం ఏంటని గుర్రుతో ఉన్నారు. మరోవైపు బీసీ వాదాన్ని బలంగా ప్రజల్లో తీసుకపోయే ప్రయత్నంచేస్తున్న గ్రాడ్యుయేట్ ఎంఎల్సి తీన్మార్ మల్లన్న దృష్టికి సైతం ఇదే విషయమై పలువురు ఉపాధ్యాయులు తీసుకవెళ్ళడంతో బీసీ వాదానికి మరింత బలం చేకూరింది. దీంతో ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నిక జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఇదే చర్చ జోరుగా జరుగుతోంది. ఇప్పటికే ఎంఎల్సి ఎన్నిక విషయమై బీసీ అభ్యర్థిని బరిలో నిలిపిగెలిపించుకుంటామని మల్లన్న విస్తృత ప్రచారం చేస్తుండగా బీసీ ఉపాధ్యాయులు సైతం ఇతర ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఉపాధ్యాయులను కలిసి ఉమ్మడి అభ్యర్థిని నిలిపే విషయమై చర్చించాలని ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. దీంతో ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నిక బీసీ వాదం, అగ్రవర్ణాల మధ్య హోరాహోరీగా జరగనుందనే ప్రచారం జోరుగా వినవస్తోంది. మరోవైపు ఈ నెల 3న మిర్యాలగూడలో జరగనున్న బీసీ గర్జన సభలో బీసీ ఉపాధ్యాయ ఎంఎల్సి అభ్యర్థిని ప్రకటిస్తారనే ప్రచారం సైతం జోరుగా వినిపిస్తుంది.

# జాయింట్ కలెక్టర్‌కు సత్కారం

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా నతూన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జెసి వీరారెడ్డిని తన ఛాంబర్‌లో జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా డీఎస్ఓ, ఎస్ఓల సమక్షంలో శాలువాతో సన్మానించి యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ప్రసాదంను అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, రాష్ట్ర కార్యదర్శి రేపాక రమేష్ సమక్షంలో రేషన్ డీలర్లు పడుతున్న ఇబ్బందులను, ఐఎంజి గోదాముల నుండి డీలర్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ సంజీవరావు, సరస్వతి, నర్సిరెడ్డి, రాజాపేట మండల అధ్యక్షులు పోచయ్య, భువనగిరి మండల ఉపాధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నిమ్మల రమేష్, డీలర్లు ఆకుల శ్రీనివాస్, ఎలుగల శివ, బాలు నాయక్ పాల్గొన్నారు.

